ప్రో॥ యేనుముల చిరంజీవి
8985919087
8096949006
9133886993
YVR ఫామ్స్ నాటుకోళ్ళు & కౌజు పిట్టలు
హోల్‌సేల్ వ్యాపారం
అసిల్ నాటుకోడి పిల్లలు, కడక్‌నాథ్ గిన్నెకోడి, కౌజు పిట్టలు, టర్కీ పిల్లలు అమ్మబడును.
యూనియన్ బ్యాంక్ ఎదురు, పొన్నపల్లి, చెరుకుపల్లి (మం), బాపట్ల జిల్లా.
కె.వి.పి. కాలనీ ఎదురు, లాల్‌పురం రోడ్, చుట్టుగుంట, గుంటూరు.
పవర్ గ్రిడ్ ప్రక్కన, మటన్ షాపుల దగ్గర, నున్న, విజయవాడ.
ఆర్డరుపై డోర్ డెలివరి సౌకర్యం కలదు.

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం విలేఖరులు కావలెను లక్ష్యం TV NEWS
లక్ష్యం దిన పత్రిక 13 వసంతాలు పూర్తిచేసుకొని 14 వ వసంతంలో అడుగిడిన నేపధ్యంలో " తెలుగు రాష్ట్రాల్లో అపార అభిమానం పొంది ఎందరో పాఠకుల మానస పుత్రికగా వెలుగొందుతున్న లక్ష్యం తెలుగు దిన పత్రికకు"
తెలుగు రాష్ట్రాల్లో జిల్లా వారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం మాస పత్రికకు & లక్ష్యం టీవి కి జిల్లాలవారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
జనరల్ మేజర్, లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 7093410700

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:254 శుక్రవారం 7-11-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# ఏపి ని గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా

## తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు ముమ్మరం : సిఎస్ విజయానంద్

**అమరావతి, నవంబర్ 6 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు శరవేగంగా ప్రయత్నాలు జరుగుతున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వయిజరీ బోర్డు మొదటి సమావేశం గురువారం ఎపి సచివాలయంలో జరిగింది. ఈసమావేశంలో ఎపిలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అందుకు సంబంధించి చేపట్టిన ప్రాజెక్టులు తదితర అంశాలపై ఈఅడ్వయిజరీ కమిటీ చర్చించింది.ముఖ్యంగా 2030 నాటికి ఎపిని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో భారతదేశంలో అగ్రగామిని చేయాలనే లక్ష్యంతో ఎపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ ను ప్రకటించడం తోపాటు ప్రత్యేకంగా ఒక అడ్వయిజరీ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. 2027 నాటికి 2 గిగావాట్ ఎలెక్ట్రోలైజర్ తయారీ సామర్థ్యం ఏర్పర్చడం, 2029 నాటికి సుమారు 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల (%వీవీూూా%) గీన్ హైడ్రోజన్" ఉత్పత్తి లక్ష్యంతో పని చేయడం జరుగుతోంది. ఈ సందర్భంగా నీతి ఆయోగ్ సభ్యులు మరియు ఎపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వయిజరీ బోర్డు చైర్మన్ డా.వికె సరస్వత్ మాట్లాడుతూ ఎపి బయోమాస్ విషయంలో దేశంలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి బయోమాస్ ఎంతో ఉపయోగపడుతుందని తద్వారా రైతుల ఆదాయం పెరగడం తోపాటు ఉపాది అవకాశాలు కూడా మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ను స్థానికంగా గల స్టీల్ ప్లాంట్లు,ఎరువుల తయారీ పరిశ్రమలు, ఓడరేవులు పెద్దఎత్తున వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. గ్రీన్ హైడ్రోజన్ వినియోగించే పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం కూడా నేషనల్ హైడ్రోజన్ మిషన్ కింద తగిన ప్రోత్సాహకాలను అందించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు.సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు ఎపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వయిజరీ బోర్డు కో చైర్మన్ కె.విజయానంద్ మాట్లాడుతూ ఎపిని గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ ను చేయడం జరిగిందని తెలిపారు. ఎపిలో సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ స్టోరేజికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని వివరించారు. అదే విధంగా 974 కి.మీల సుదూర సముద్రతీరాన్ని కలిగి ఉండడం కూడా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఒక మంచి అవకాశంగా పేర్కొన్నారు.



7లో

ఇప్పటికే కర్నూల్ లో ఒక గిగావాట్ సామర్థ్యంతో కూడిన పంప్డ్ స్టోరేజి ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (%చీ+జూ%) ద్వారా విశాఖపట్నం సమీపంలోని "పూడిమడక" వద్ద హైడ్రోజన్ హబ్ రూపొందించ బడుతోంది.రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడితో 20 GW రీన్యువబుల్ ఎనర్జీ

# ఏపీలో కొత్త (ప్రతిపాదిత) జిల్లాలు..

## వాటి పరిధిలోకి వచ్చే అసెంబ్లీ నియోజకవర్గాలు

1. పలాస: ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి, పాతపట్నం
2. శ్రీకాకుళం: శ్రీకాకుళం, ఆముదాలవలస, నరసన్నపేట, ఎచ్చెర్ల, రాజాం
3. మన్యం పార్వతీపురం: పార్వతీపురం, కురుపాం, సాలూరు, పాలకొండ
4. విజయనగరం: విజయనగరం, చీపురుపల్లి, గజపతినగరం, నెల్లిమర్ల, శృంగవరపుకోట, బొబ్బిలి
5. విశాఖపట్నం: భీమిలి, విశాఖ ఈస్ట్, విశాఖ వెస్ట్, విశాఖ నార్త్, విశాఖ సౌత్, గాజువాక, పెందుర్తి
6. అల్లూరి సీతారామరాజు అరకు: అరకు, పాడేరు, మాడుగుల
7. అనకాపల్లి: అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం, యలమంచిలి, పాయకరావుపేట, తుని
8. కాకినాడ: కాకినాడ సిటీ, కాకినాడ రూరల్, ప్రత్తిపాడు, పిఠాపురం, జగ్గంపేట, పెద్దాపురం, రామచంద్రాపురం
9. తూర్పు గోదావరి రాజమహేంద్రవరం: రాజమండ్రి సిటీ, రాజమండ్రి రూరల్, కొవ్వూరు, నిడదవోలు, అనపర్తి, రాజానగరం, రంపచోడవరం
10. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ అమలాపురం: అమలాపురం, ముమ్మిడివరం, గన్నవరం, రాజోలు, కొత్తపేట, మండపేట
11. పశ్చిమ గోదావరి నరసాపురం: తణుకు, ఆచంట, పాలకొల్లు, నరసాపురం, భీమవరం, ఉండి, తాడేపల్లిగూడెం
12. ఏలూరు: ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, గోపాలపురం, చింతలపూడి, పోలవరం
13. కృష్ణా మచిలీపట్నం: కైకలూరు, గుడివాడ, పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ, పామర్రు


2లో

## భద్రాచలం - 5 గ్రామ పంచాయతీలు

# తెలంగాణలో కలపాలి

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రెండు రాష్ట్రాల సీఎంలకు తుమ్మల లేఖ
- ఏపీలో జిల్లాల పునర్విభజన నేపథ్యంలో లేఖ
- భద్రాద్రి రాముడు తెలంగాణలో ... శ్రీ రాముడి భూములు ఆంధ్రాలో....
- పరిపాలనా సమస్యలు,గిరిజనుల ఇబ్బందులు...
- డంపింగ్ యార్డ్ కు సైతం స్థలం లేని దుస్థితి
- చారిత్రక అనుబంధం ప్రస్తావించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్, నవంబర్ 6 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** భద్రాచలం – 5 గ్రామ పంచాయతీలు తెలంగాణలో కలపాలని కోరుతూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా , తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు రేవంత్ రెడ్డి లకు తెలంగాణ వ్యవసాయ శాఖ


2లో

మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు బుధవారం కీలక లేఖ రాశారు.ఆంధ్రప్రదేశ్లో జిల్లాల పునర్విభజన నేపథ్యంలో భద్రాచలం పరిసర ఐదు గ్రామాలను తెలంగాణ రాష్ట్రంలో కలపాలని,

# శ్రీ సత్యసాయి బాబా శతాబ్ది వేడుకలకు

## మంత్రి సత్యకుమార్ కు ఆహ్వానం


2లో

## పత్తి రైతుల ఇబ్బందులు

# నివారించండి

## కేంద్రాన్ని కోరిన మంత్రి అచ్చెన్నాయుడు


2లో

## ఉల్లి రైతులు ఆందోళన చెందాల్సిన

# అవసరం లేదు

- **రైతులు నష్టపోకూడదనే సీఎం చంద్రబాబు చారిత్రాత్మక నిర్ణయాలు**
- **కేవలం మార్కెట్ జోక్యం ద్వారా ఉల్లి కొనుగోలు ఒక్కటే రైతుల్ని ఆదుకోలేదని హెక్టార్ కి 50 వేలు ప్రకటించారు**
- **ఉల్లి రైతులు ధైర్యంగా ఉండాలి... ప్రభుత్వం మీ వెంటే, మీ పక్షానే నిలుస్తోంది**
- **వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా**

**అమరావతి, నవంబర్ 6 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** రాష్ట్రంలోని ఉల్లి రైతులు ఆధైర్యపడాల్సిన అవసరం లేదని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం పక్కా చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఉల్లి ధరలు పతనమైనప్పుడు రైతులు పడిన శ్రమ వృథా కాకుండా ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా ఉల్లిని కొనుగోలు చేసింది. రాష్ట్రంలోని ఉల్లి రైతులు ఏ విధంగానూ నష్టపోకుండా రక్షించాలనే భావనతో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారని, ఒక క్వింటాకు ?1200 పెట్టి మార్కెటింగ్ శాఖ మరియు మార్క్‌ఫెడ్ ద్వారా కర్నూలు మార్కెట్‌లో సుమారు 18 కోట్ల విలువ గల ఉల్లిని ప్రభుత్వం సేకరించిందని, ఇప్పటికే 10 కోట్ల నగదును రైతుల ఖాతాలలో జమ చేసామని, మిగిలిన 8 కోట్లను అతి త్వరలోనే రైతులకు అందచేయనున్నట్లు మంత్రి తెలిపారు. కేవలం మార్కెట్ జోక్యం ద్వారా ఉల్లి కొనుగోలు ఒక్కటే రైతులుని ఆదుకోలేదని సీఎం చంద్రబాబు గ్రహించి గతంలో ఏ ప్రభుత్వం తీసుకోనటువంటి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని ప్రతి హెక్టారుకు 50 వేలు అందచేయాలని నిర్ణయించారని, దీనితో వేలాది మంది ముఖ్యంగా కర్నూలు ,కడప రైతులు పంట పాడై భారీ నష్టాల బారిన పడకుండా ప్రభుత్వం ముందుగానే చర్యలు తీసుకుందని వివరించారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఫోటో ఐడీ తప్పనిసరి

## ప్రధాన ఎన్నికల అధికారి సుధర్శన్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 6 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో నవంబర్ 11న జరగబోయే ఉపఎన్నికలో ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఓటరు తప్పనిసరిగా ఫోటో గుర్తింపు కార్డు తీసుకురావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం, ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి ముందు తమ ఓటరు ఫోటో ఐడీ కార్డు చూపించాలి. లేని వారు కింద పేర్కొన్న 12 ఫోటో గుర్తింపు పత్రాలలో ఏదైనా ఒకదాన్ని చూపించవచ్చని అన్నారు.

2లో

## రాజేంద్రనగర్‌లో


# డ్రగ్స్ పార్టీ...?!

**ఓవర్‌డోస్‌తో యువకుడు మృతి, యువతి అపస్మారక స్థితి**

హైదరాబాద్, నవంబర్ 6 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : హైదరాబాద్ నగరంలోని రాజేంద్రనగర్‌లో ఘోర సంఘటన చోటుచేసుకుంది. ఓ అపార్ట్‌మెంట్‌లో యువతీ యువకులు డ్రగ్స్ పార్టీ నిర్వహించారు. పార్టీ సమయంలో డ్రగ్స్ ఓవర్‌డోస్ కారణంగా ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువతి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఆమెను పోలీసులు స్థానిక ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు.

2లో

## ప్రభుత్వం "డ్రగ్స్ వద్దు బ్రో" అంటే "డ్రగ్స్ తీసుకో బ్రో" అని యువతను నాశనం చేస్తున్న వైసీపీ - హోం మంత్రి అనిత


2లో

# లంచాల మత్తు లో CRDA అధికారులు...!

## పట్టించుకోని ఉన్నతాధికారులు..?



2లో

**విజయవాడ, నవంబర్ 6 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** విజయవాడ నగరంలోని సింగ్ నగర్ ఏరియా దగ్గర్లోని న్యూ రాజరాజేశ్వరి పేట, నందమూరి నగర్, బాంబే కాలనీ. అంబాపురం పంచాయతీ ప్రకాష్ నగర్ ఏరియా ఈ ఏరియాలో ముఖ్యంగా నందమూరి నగర్, అంబాపురం పంచాయితీ ఏరియాలో ప్రతి ఒక్క రియల్ ఎస్టేట్ వ్యాపారి 300 గజాలు స్థలం తీసుకోవడం దాని రెండు భాగాలుగా విభజించి లోతు ఎక్కువ వెడల్పు తక్కువతో రెండు బిట్లుగా విభజించి దానిలో సిఆర్డిఏ అప్రూవల్ తో సింగిల్ బెడ్ రూమ్ దాబాలు కడుతున్నారు. సిఆర్డిఏ పర్మిషన్ సింగిల్ బెడ్ రూమ్ ప్లాన్ అప్రూవల్ తో డబల్ బెడ్ రూములు నిర్మిస్తూ వాటిని అధిక మొత్తంలో విక్రయాలు జరుగుచున్నారు సింగిల్ బెడ్ రూమ్ పర్మిషన్ తో డబల్ బెడ్ రూములు వేస్తున్నారని సంగతి ఆ ఏరియా సి ఆర్ డి ఏ సర్వేయర్ అనగా టిపిఓ లకు తెలుసు. వారి మామూళ్ల మత్తులో ఎటువంటి తనిఖీలు జరపకుండా సింగిల్ బెడ్ రూమ్ డాబా కట్టుకోవడానికి అప్రూవల్సు విచ్చేస్తున్నారు బహుశా ఈ విషయం డిప్యూటీ కమిషనర్ అనగా డిసి గారికి కూడా తెలిసే ఉండొచ్చని ప్రజలు భావిస్తున్నారు. ఈ రకమైన వ్యాపారం నగరం పరిధిలో ఉన్నటువంటి నందమూరి నగర్ లో, అలాగే రూరల్ పరిధిలో ఉన్నటువంటి అంబాపురం ఏరియాలో ప్రతి బిల్డింగ్ ఉన్నాయి

# రాష్ట్ర వ్యాప్తంగా

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రెండో రోజూ ఏసిబీ దాడులు

- పెద్ద మొత్తంలో నగదు... కీలక డాకుమెంట్స్ స్వాధీనం
- చింత సచ్చినా పులుపు చావదన్న చందంగా రెవిన్యూ శాఖ పనితీరు

**అమరావతి, నవంబర్ 6 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** రాష్ట్రంలో ఎక్కడ భూములు రిజిస్ట్రేషన్ చేయించాలన్నా ముడుపులు చెల్లించాల్సిందే.ఒకవైపు రెవిన్యూ శాఖపై పెద్ద ఎత్తున విమర్శలు వెళువెత్తినా.. కొంతమంది అధికారులు మాత్రం తమ అవినీతి అక్రమాలకు స్వస్తి పలకడం లేదు. దీంతో రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో దాడులు నిర్వహించి, పెద్ద మొత్తంలో నగదు, కీలక డాకుమెంట్స్ ను ఏసిబి అధికారులు స్వాదినం చేసుకున్నారు. రిజిస్ట్రేషన్లలో

2లో

# ఎపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ తొలి అడ్వయిజరీ సమావేశం

**అమరావతి, నవంబరు 6 (లక్ష్యం ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ మొదటి అడ్వయిజరీ సమావేశం గురువారం ఎపి సచివాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎపిలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి తీసుకుంటున్న చర్యలు, ప్రాజెక్టులు తదితర అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో నీతి ఆయోగ్ సభ్యులతో పాటు అడ్వయిజరీ కమిటీ చైర్మన్ డా.వికె సారస్వత్, కమిటీ కోచైర్మన్ మరియు సిఎస్ కె.విజయానంద్,నెరెడ్ క్యాప్ విసి అండ్ ఎండి డా.కమలాకర్ బాబు, మెంబర్ సెక్రటరి ప్రొ.డి.నారాయణ రావు,సభ్యులు డా.ఆర్కె మల్హోత్రా తదితరులు పాల్గొన్నారు.

# 8న రాష్ట్ర పండుగగా

## భక్త కనకదాస జయంతి

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

అమరావతి, నవంబర్ 6 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : ఈ నెల ఎనిమిదో తేదీన భక్త కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీచేసినట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. భక్త కనకదాస జయంతిని రాష్ట్ర స్థాయి ఉత్సవాన్ని అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఉత్సవానికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ హాజరవుతారని మంత్రి



2లో

# నాడు, నేడూ, ఎప్పుడూ

## కార్యకర్తలకు అండగా నిలిచేది టీడీపీ


2లో

- దగదర్తిలో మాలేపాటి సుబ్బానాయుడు, భానుచందర్ చిత్రపటాలకు నివాళులు అర్పించిన మంత్రి లోకేష్
- కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి
- మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబానికి అండగా నిలిచి రాజకీయంగా పైకి తీసుకువస్తామని హామీ

**దగదర్తి (నెల్లూరు జిల్లా), నవంబర్ 6 (లక్ష్యం ప్రతినిధి) :** నాడు, నేడూ, ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీనే అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, ఆయన సోదరుని కుమారుడు భానుచందర్ చిత్రపటాలకు పూలదండ వేసి మంత్రి నారా లోకేష్ నివాళులు అర్పించారు. సుబ్బానాయుడు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. కానీ కేవలం ఒక్క తెలుగుదేశం పార్టీకే బలమైన కార్యకర్తలు ఉన్నారు. ఆ పసుపు జెండా చూస్తేనే తెలుగుదేశం కార్యకర్తలకు ఒక ఎమోషన్. మొన్నటి మహానాడులో కూడా కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. నాడు, నేడూ, ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలబడేది తెలుగుదేశం పార్టీ. 2014లో కార్యకర్తల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటుచేశాం. ఇప్పటికే కార్యకర్తల సంక్షేమం కోసం రూ.135 కోట్లు ఖర్చుచేయడం జరిగింది. అంతేకాకుండా గతంలో ఫ్యాక్షన్ దాడుల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్ లో ఓ మోడల్ స్కూల్ ఏర్పాటుచేసి కార్పోరేట్ విద్య అందిస్తున్నాం. అందులో చదువుకున్న వారు ప్రయోజకులుగా మారారు. నా యువగళం పాదయాత్రలో కూడా కళ్లారా చూశా. ఆనాడు ప్రభాకర్ అన్నను వారి పిల్లల ముందే నరికి చంపితే.. పిల్లలను పార్టీ చదివించింది. వారు డెలాయిట్ లో, యాక్సెంచర్ కంపెనీల్లో పనిచేసే పరిస్థితి.

# 24 గంటల గడవకముందే దొంగ అరెస్టు

– 1 వ పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది అభినందించిన ఎస్పి

నరసరావుపేట నవంబర్ 06 (లక్ష్యం న్యూస్)::
పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని గడియార స్తంభం సెంటర్ లోని రాజరాజేశ్వరి ఎలక్ట్రికల్ షాప్ నందు 04/11/25 తేదీన జరిగిన దొంగతనంలో 30,000/%-%రూపాయల నగదు రెండు బంగారపు చైన్లు దొంగతనం జరగా అదే రోజు రాత్రి సుమారు 10:30 సమయంలో ఆపు యజమాని ఇచ్చిన ఫిర్యాదు పై నరసరావుపేట వన్ టౌన్ పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టారు. ఆ దర్యాప్తులో సదరు షాపులో పనిచేసే షేకు కరిముల్లా దొంగతనం చేసినట్లు గుర్తించి, ముద్దాయిని 05/11/25 తేదీన రాత్రి 09:30 గంటలకు నరసరావుపేట పట్టణంలోని బ్లైండ్ స్కూల్ వద్ద



ముద్దాయిని అరెస్ట్ చేసి ముద్దాయి వద్ద నుండి దొంగిలించబడిన రెండు బంగారపు చైనులు మరియు 25,500/- నగదు స్వాధీనపరచుకోవడం జరిగిందని తెలియజేశారు. సదరు కేసును ఒక రోజులో చాకచక్యంగా చేదించిన నరసరావుపేట ఒకట వ పట్టణ సీఐ ఎస్.కె.టి. ఫిరోజ్, ఎస్ఐ పి. వంశీ కృష్ణ, పిసి' ఎస్.సి హెచ్. వీరాంజనేయులు, బి. మురళి కృష్ణలను. పల్నాడు జిల్లా ఎస్పి బి.కృష్ణారావు ఐపీఎస్ అభినందినచినారు. నరసరావుపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు సకాలంలో స్పందించి, ఈ కేసును విజ్ఞానపూర్వకంగా ఛేదించి బాధితులకు న్యాయం అందజేసినందుకు ప్రజల నుండి ప్రశంసలు అందుకుంటున్నారు.

# దొంగలించబడిన సెల్ ఫోన్ లను రికవరీ చేసిన వన్ టౌన్ పోలీసులు



**నరసరావుపేట నవంబర్ 06 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు నరసరావుపేట డి.ఎస్.పి ఇన్‌చార్జి హనుమంతరావు పర్యవేక్షణలో నరసరావుపేట ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ సీఐ ఫిరోజ్ నేతృత్వంలో దొంగిలించబడిన 11 సెల్‌ఫోన్లను రికవరీ చేశారు. ఈ సందర్భంగా సీఐ ఫిరోజ్ మాట్లాడుతూ, దొంగిలించిన ఫోన్లను గుర్తించి యజమానులకు తిరిగి అందజేసే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సైబర్ మోసాలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని, మొబైల్ ఫోన్ కోల్పోయిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. సెల్ ఫోన్లను రికవరీ చేయడంలో ఎస్సై వంశీకృష్ణ టీం ఆధునిక



టెక్నాలజీని వినియోగించి కీలక పాత్ర పోషించారని సీఐ

# పల్నాడు జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి -ఏఐటీయూసీ

## - జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు

**నరసరావుపేట నవంబర్ 06 (లక్ష్యం న్యూస్)::**
ఈనెల 11వ తేదీన ఏఐటియుసి కార్యాలయంలో పల్నాడు జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం జరుగుతుందని జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వి రాధాకృష్ణమూర్తి ఉప ప్రధాన కార్యదర్శి రాష్ట్ర




నాయకులు ఎం ఎస్ వెంకటసుబ్బయ్య రాష్ట్ర నాయకులు ఎం బాలకాశి సీనియర్ నాయకులు ఏ మారుతి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపైన అదే విధంగా విశాఖ ఉక్కు ప్రైవేట్ కరణకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి నందుకు భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించేందుకు ఈ సమావేశం జరుగునుందని తెలియజేశారు. సమావేశంలో సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ఏఐటియుసి నాయకులు అంకమ్మరావు, రొడ్డ అంజిరెడ్డి, చిట్యాల శ్రీనివాసరెడ్డి, చంద్రపాల్, అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి



**గుంటూరు నవంబర్ 6(లక్ష్యం న్యూస్)**
గుంటూరు నగరం, ముఖ్యంగా పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యే గళ్ళ మాధవి ప్రకటించారు .గురువారం నగరంలోని 19వ డివిజన్ నల్ల చెరువులో ,అలాగే 20వ డివిజన్ శ్రీనివాసరావు తోటలో, 22 డివిజన్లో, కోదండరామ నగర్, చుట్టగుంట ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు పచ్చ జెండా ఊపారు. డ్రైన్లు రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు .ఈ సందర్భంగా మేయర్ రవీంద్ర, ఎమ్మెల్యే మాధవి మాట్లాడారు .వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుకు కాంట్రాక్టర్లు కూడా సహకరించాలని కోరారు. అభివృద్ధి సంక్షేమానికి నిబద్ధతతో కట్టుబడి ఉన్నామని అన్నారు. కు టమీ ప్రభుత్వం ,నగర అభివృద్ధికి సంపూర్ణ బాటలు వేస్తుందని ప్రకటించారు. మారుమూల కాలనీలలో మౌలిక సౌకర్యాలను దశలవారీగా కల్పిస్తున్నామని చెప్పారు. పీకల వాగుప్రాంతాల్లో ముంపు ఎదుర్కొకుండా కార్యాచరణతో ముందుకు వెళుతున్న మన్నారు. అధికారులు సమన్వయంతో సహకరించాలని ,ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని అందుకు తమ వంతు చేయూతనందిస్తామని రవీంద్ర ,ఎమ్మెల్యే మాధవి ప్రకటించారు. కోదండ రామనగర్ లో స్థానిక కార్పొరేటర్ ఏర్ల గురవయ్య తో కలిసి సిసి రోడ్లు డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

# అభివృద్ధి పదంలో గిద్దలూరు.మున్సిపాలిటీ

**గిద్దలూరు నవంబర్06 (లక్ష్యం న్యూస్)**
15వ ఆర్థిక సంఘం, ఎల్ ఆర్ ఎస్ నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం ప్రారంభం"స్వచ్ఛమైన, సౌకర్యవంతమైన గిద్దలూరు మా లక్ష్యం"- కమిషనర్ రమణబాబు గిద్దలూరు పట్టణం వేగవంతమైన అభివృద్ధి దిశగా మరో అడుగు ముందుకు వేసింది. మున్సిపల్ కమిషనర్ రమణబాబు పర్యవేక్షణలో 15వ ఆర్థిక సంఘం,ఎల్ ఆర్ ఎస్ నిధులతో రహదారులు, డ్రైనేజీ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి.గత నెలలో ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రారంభం అయిన పనులు నెలరోజుల్లోనే పూర్తికావడం విశేషం. మొత్తం 64 లక్షల రూపాయల విలువైన పనులు పట్టణంలోని పలు కాలనీలలో పూర్తి య్యాయి.అర్బన్ కాలనీ ఫస్ట్ లైన్‌లో 15 లక్షలతో సీసీ రోడ్డు, శ్రీరామ్‌నగర్ మైన్ రోడ్డుకు 10 లక్షలు, శ్రీరామ్‌నగర్ హిల్ రోడ్-వన్‌కు 5 లక్షలు, హిల్ స్టేషన్ రోడ్-టూకు 5 లక్షలు, బాలకృష్ణ రెడ్డి నగర్ రోడ్డుకు 6 లక్షలు, బిలాల్ మజీద్ సైడ్ రోడ్డుకు 5 లక్షలు, రామాలయం రోడ్డుకు 5 లక్షలు, ఎస్టీ కాలనీ సీసీ డ్రైన్స్‌కు 10 లక్షలు, విద్యానగర్ రోడ్డుకు 5 లక్షలతో అభివృద్ధి పనులు జరిగాయి .రమణబాబు స్వయంగా పలు ప్రాంతాలను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు.




# ఆరోగ్య సంపదను పెంచుకోవాలి.!డా అనూష




**మంగళగిరి నవంబర్ 06 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
మంగళగిరి రత్నాల చెరువులో స్థానిక నిర్మల కాలేజీ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రత్యేక శిబిరంలో విద్యార్థుల సేవలు కొనసాగుతున్నాయి. ఆరవ రోజైన గురువారం మన ఆరోగ్యం- మన సంపద అనే అంశంతో శిబిరంలో పేదలకు ప్రాథమిక వైద్య సేవలు అందించారు. ముఖ్య అతిథులుగా మంగళగిరి ఇందిరానగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష, ఎంటీఎంసీ అసిస్టెంట్ కమిషనర్ పీ శ్రీనివాసరావు హాజరయ్యారు. వైద్య శిబిరాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథం అలవర్చుకోవటం అభినందనీయమన్నారు. మనిషి తాను ఏమి సాధించాలన్న ఆరోగ్యం ప్రధానమని, ఆస్తి కంటే ఆరోగ్య సంపద పెంచుకోవాలన్నారు. గ్రామీణ, పట్టణ శివారు ప్రాంతాలలోని మురికివాడలలో ఎన్ఎస్ఎస్ క్యాంపులు నిర్వహిస్తూ ఆయా ప్రాంత ప్రజలను ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విభాగం సేవలను ఆమె ప్రశంసించారు. అసిస్టెంట్ కమిషనర్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏంటీఎంసీ పరిధిలో చేసే సేవా కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మా కాలేజీ అండ్ ఫార్మసీ ప్రాక్టీస్ శాఖధిపతి డాక్టర్ షేక్ ఫైజర్ అలీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్ బాబు, స్టూడెంట్ కో ఆర్డినేటర్లు ఎం బిందు ప్రియ, కే కీర్తి, ఎమ్ మానస తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావులను ఎన్ఎస్ఎస్ విభాగం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

# చర్మకారుల సమస్యలపై లోకేష్ కు వినతి


**మంగళగిరి నవంబర్ 06 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఈనెల నాలుగో తేదీన జరిగిన రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ప్రజాదర్బార్లో చర్మకారుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ చర్మకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బుల్లా రాజారావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుల్లా మాట్లాడుతూ మంత్రి లోకేష్ ను కలిసిన ఫోటో అందడం ఆలస్యం కావడంతో మంత్రి లోకేష్ కు విన్నవించుకున్న సమస్యలను మీడియాకు గురువారం విడుదల చేయడం జరుగుతుందన్నారు. లిడ్ క్యాప్ కు 300 కోట్ల రూపాయలు మంజూరు చేసి, 300 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించాలని, రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో లెదర్ పార్కులు నిర్మించాలని, రాష్ట్రములోని చర్మకారులు, డప్పు కళాకారులకు రెండు లక్షల రూపాయలు రుణం మంజూరు చేయాలని, ఎస్సీ, ఎస్టీ, చర్మకారుల సమస్యలపై సుమారు నాలుగు దశాబ్దాల నుంచి పనిచేస్తున్న తనకు పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని, ప్రధానమంత్రికి సిఫార్సు చేయాలని మంత్రి లోకేష్ కు అందజేసిన వినతి పత్రంలో పేర్కొనడం జరిగిందన్నారు. తమ వినతికి మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారని బుల్లా అన్నారు.



# అన్నా క్యాంటీన్ లను ఆకస్మిక తనిఖీలు

## చేసిన ఎమ్మెల్యే అరవింద బాబు

- అన్నా క్యాంటీన్ ల ద్వారా నాణ్యమైన ఆహారం పంపిణీ
- నాణ్యత,శుభ్రతను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే




**నరసరావుపేట నవంబర్ 06 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట లో పేదలకు సబ్సిడీ అల్పాహారం అందించే అన్నా క్యాంటీన్ల పనితీరును మెరుగుపరచేందుకు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.. గురువారం ఉదయం నరసరావుపేటలోని మూడు అన్నా క్యాంటీన్లకు చేరుకున్న డాక్టర్ అరవింద బాబు, అల్పాహారం నాణ్యతను పరీక్షించుకుంటూ స్వయంగా భుజించి, పరిసరాల శుభ్రతను దగ్గర నుంచి పరిశీలించారు. అక్కడి నాయకులు, ఉద్యోగస్తులతో మాట్లాడుతూ వారికి అందరికీ ప్రయోజనకరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. అన్నా క్యాంటీన్లు ప్రభుత్వ పథకంగా పేదలకు తక్కువ ధరకు నాణ్యమైన ఆహారం అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ క్యాంటీన్లలో అల్పాహారం నాణ్యత, శుభ్రత, సేవా వేగం మరింత మెరుగుపడాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. "అన్నా క్యాంటీన్లు మా ప్రభుత్వం ఆశయాల్లో భాగం. ప్రతి క్యాంటీన్‌లో నాణ్యమైన ఆహారం, శుభ్ర పరిసరాలు ఉండాలి. ఇది పేదలకు మాత్రమే కాకుండా, అందరికీ ఆకర్షణీయంగా ఉండాలి" అని అన్నారు. పరిశీలన సమయంలో అన్నా క్యాంటీన్ ఇన్‌చార్జిలు, స్థానిక నాయకులు, ఉద్యోగస్తులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిస్తూ, వంటగది, డైనింగ్ ఏరియా శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఒక్కో క్యాంటీన్‌లో ఉద్యోగస్తులతో మాట్లాడిన డాక్టర్ అరవింద బాబు, "మీ పని మా ప్రభుత్వం బాధ్యత. ప్రతి రోజు ఆహారం తాజాగా, ఆరోగ్యకరంగా ఉండాలి. శుభ్రత మరింత పెంచండి" అంటూ సూచనలు చేశారు. స్థానికులు ఈ పరిశ్రమణను స్వాగతించారు. "ఎమ్మెల్యే స్వయంగా వచ్చి తిని, పరిశీలించడం వల్ల క్యాంటీన్ల నాణ్యత మరింత మెరుగవుతుంది" అని ఒక స్థానికుడు అభిప్రాయపడ్డారు. ఈ పరిశ్రమణ ద్వారా అన్నా క్యాంటీన్ల పనితీరు మరింత దృష్టిలో పడి, ప్రజలకు మరింత విశ్వాసం కలిగించే అవకాశం ఉందని నాయకులు చెప్పారు. ఎమ్మెల్యే తన బాధ్యతలను ప్రజల సంక్షేమంపై దృష్టి సారించి నిర్వహిస్తున్నారు.

# ఘనంగా కొమ్మాలపాటి శ్రీధర్ జన్మదిన వేడుకలు

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**




**నరసరావుపేట నవంబర్ 06 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ (టీడీపీ) పార్లమెంటు కార్యాలయంలో జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. పుట్టినరోజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఉమ్మడి కూటమి నాయకులు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పార్టీ జెండాలు రెపరెపలాడి, నినాదాలతో కార్యాలయం సంబరాల మయమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ కొమ్మాలపాటి శ్రీధర్ పార్టీకి అంకితమైన నాయకుడు. పెదకూరపాడు నియోజకవర్గంలో గతంలో ఎమ్మెల్యేగా పనిచేసి, ఇప్పుడు జిల్లా అధ్యక్షులుగా టీడీపీని బలోపేతం చేస్తున్నారు. వారి సేవలు మరువలేనివి అని కొనియాడారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, జనసేన, బీజేపీ కూటమి భాగస్వామ్య నేతలు, మండల అధ్యక్షులు, యువకులు, మహిళా విభాగం ప్రతినిధులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. స్వీట్లు పంచారు.

# పోతురాజుకు పడిగం కట్టి పల్నాటి ఉత్సవాలకు శ్రీకారం చుట్టిన పిఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ అయ్యవారు

**కార్తీక పౌర్ణమి నాడు పోతురాజుకు పడిగం కట్టిన వీరచారవంతులు, పిఠాధిపతి**

**కారంపూడి, నవంబర్ 6, (లక్ష్యం న్యూస్)**
పౌరుషాల పురిటిగడ్డ పల్నాటి సీమ కారంపూడి వీరరాధన ఉత్సవాలకు పిఠాధిపతి పిడుగు. తరుణ్ చెన్నకేశవ అయ్యవారు శ్రీకారం చుట్టారు. కార్తీకపౌర్ణమి నాడు వీర్లదేవాలయంలోని పోతురాజుకు పిఠాధిపతి పిడుగు. తరుణ్ చెన్నకేశవ అయ్యవారు 101 పోగులతో పడిగం కట్టి విరరాధన ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. కార్తీక పౌర్ణమి నాడు ఉత్సవాలకు శ్రీకారం చుడితే కార్తీక అమావాస్య నుండి ఐదు రోజుల పాటు పల్నాటి వీరరాధన ఉత్సవాలు ప్రారంభం



అవుతాయి. కార్తీక అమావాస్య నాడే ఉత్సవాలు ఎందుకు ప్రారంభం అవుతాయి అంటే పల్నాటి యుద్ధం రణక్షేత్రమైన కారంపూడిలో కార్తీక అమావాస్య నుండి ఐదు రోజుల పాటు జరిగాయని చరిత్ర చెపుతుంది. వీరులను స్మరించుకుంటూ చేసే ఉత్సవాలు ప్రపంచంలో రోమ్ దేశంలో జరుగుతాయని ఆ తరువాత భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా కారంపూడిలో ఈ ఉత్సవాలు జరుగుతాయి. వీరుల దేవాలయంలో పడిగం కట్టడంతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయని పడిగం కార్యక్రమాన్ని ఆచారవంతులు, పిఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారు, పీఠం నిర్వాహకులు బొగ్గవరపు. విజయ్ కుమార్ దిగ్విజయంగా నిర్వహించారు.

# అనారోగ్యంతో మరణించిన వారికి పార్టీ నాయకులు తమవంతు ఆర్థిక సాయం

**కొల్లిపర నవంబర్ 06 (లక్ష్యం న్యూస్)**
కొల్లిపర గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి నాయకురాలు తుపాకుల రామయ్య అనారోగ్యం కారణాల వల్ల



మృతి చెందారు. విషయం తెలుసుకున్న భీమవరపులంక కోటి రెడ్డి రామయ్య కుటుంబానికి తమ వంతు సాయంగా 5000 రూపాయలు ఇవ్వటం జరిగింది. వీరి తరుపున నక్క సంసోను, %జుశ పీుజ%, గోళ్ళ ప్రసాద్, కిరణ్, షేక్ రఫీ, వీ.బసవయ్య, కేసన పోతురాజు, ఎన్ ఆర్ ఐ వెంకట్ తదితరులు కలిసి రామయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసారు.

# అత్తోటలో చోరీ...

## కుటుంబ సభ్యులను బెదిరించి దొంగతనం



**కొల్లిపర నవంబర్ 06 (లక్ష్యం న్యూస్)**
:మండలంలోని అత్తోట గ్రామంలో బుధవారం మధ్య రాత్రి భారీ చోరీ జరిగింది. సుమారు రెండు నుండి మూడు గంటల సమయంలో గ్రామానికి చెందిన కృష్ణార్జునరావు ఇంటి గోడ దూకి లోనికి ప్రవేశించిన నలుగురు దుండగులు భార్యాభర్తలకు ముసుగు వేసి బెదిరించి లోనికి తీసుకెళ్లడంతో పాటు ఇంట్లో ఉన్న కొడుకును, కుమార్తెను కూడా బెదిరించి చోరీకి పాల్పడినట్లు తెలుస్తోంది. బీరువాలో ఉన్న రూ. 5 లక్షల నగదు, రూ. లక్షల రూపాయలు విలువచేసే బంగారు నగలు అపహరించుకుని వెళ్ళినట్లు సమాచారం. నిందితుడు కృష్ణార్జునరావు ఇచ్చిన సమాచారం మేరకు హుటాహుటిన అక్కడకి చేరుకున్న ఎస్సై పి కోటేశ్వరరావు కృష్ణార్జునరావు ఇచ్చిన రిపోర్టు ప్రకారం అతని ఇంటిని పరిశీలించి నిందితులను త్వరలో పట్టుకుంటాం అని తెలిపారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 7-11-2025

# కుష్టువ్యాధిని ముందస్తు గానే గుర్తించవచ్చు




**తెనాలి నవంబరు06(లక్ష్యంన్యూస్)**

కుష్టు వ్యాధిని ముందస్తుగానే గుర్తించడం ద్వారా పూర్తిగా నయం చేయవచ్చని డిప్యూటీ పార మెడికల్ ఆఫీసర్ జంగం శ్యామ్ పేర్కొన్నారు. స్థానిక కొత్తపేట లోని 8వ సచివాలయం పరిధిలో ఉన్న మెప్మా ఆఫీసు నందు నవంబర్ నెల 17వ తారీకు నుండి డిసెంబరు 3 వ తారీకు వరకు జరుగు లేప్రెసి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ ప్రోగ్రాం ను పురస్కరించుకొని కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ జంగం శ్యామ్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి పూర్వ జన్మలో చేసుకున్న శాపము లేక పాపము కాదని ఒక సాధారణ వ్యాధి అని అన్నారు.. కుష్టు వ్యాధి ఒక చర్మవ్యాధి అని ఏ వయసు వారికైనా రావచ్చని ఎవరి శరీరము పైన అయినా స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, ఉబ్బినటువంటి నొప్పితో కూడిన పెరిఫెరల్ నర్వ్ లు మరియు కండరాల బలహీనత వంటి లక్షణాలు ఉంటే అప్పుడు దానిని కుష్టువ్యాధిగా అనుమానించవచ్చు అని అన్నారు. కుష్టు వ్యాధిని అశ్రద్ధ చేస్తే తీవ్ర పరిణామాలు, ఎదుర్కోవాల్సి వస్తుందని , త్వరగా కనుగొని వెంటనే చికిత్స చేయించుట ద్వారా కుష్టి వ్యాధిని నూటికి నూరు శాతం పూర్తిగా నయం చేయవచ్చు అని అన్నారు. ప్రాథమిక దశలో వ్యాధిని గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా కాపాడువచ్చని,కుష్టు వ్యాధి కి పట్టణ పరిధిలోని అన్ని సచివాలయాలలో ఉన్న ఆరోగ్య కార్యదర్శులు ఆశా కార్యకర్తల ద్వారా, అన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ద్వారా ఉచితంగా మందులు అందించబడతాయని, వ్యాధిగ్రస్తులను చాలా గోప్యంగా ఉంచుతామని, వారి గృహమునకే వెళ్లి వైద్యం అందించి వారికి తగిన సలహాలు ఇస్తామని, శరీరముపై ఎటువంటి మచ్చలు వచ్చినా ప్రతి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని కోరారు.మెప్మా సిఎంఎం విజయకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెనాలి పట్టణ ఆరోగ్య విస్తరణాధికారి అందెబాలచంద్రమౌళి, హెల్త్ సూపర్వైజర్ బండారు మల్లేశ్వరరావు ,లెప్రా సోసైటీ సూపర్వైజర్ రమణ 8వ సచివాలయ ఆరోగ్య కార్యదర్శి చెన్ను చంద్రమ్మ , హెల్త్ అసిస్టెంట్ అలా వేణుగోపాల రావు,ఆశాకార్యకర్త దాసరి వీణ, మలేరియా సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పట్టణ పరిధిలో ఉన్న 70 మంది రిసోర్స్ పర్సన్సలకు శిక్షణ ఇచ్చారు.


# జర్నలిస్ట్ రమేష్ బాబుకు మాతృవియోగం

## - నిమ్మరాజు పరామర్శ




గుంటూరు, (లక్ష్యం న్యూస్): నవంబర్ 6: పెదనందిపాడు కేంద్రంగా విశాలాంధ్ర దినపత్రికకు సుదీర్ఘకాలం విలేకరిగా పనిచేసిన ముసునూరు రమేష్ బాబుకు మాతృవియోగం సంభవించింది. గుంటూరులోని స్వగృహంలో భరతమాత సుశీల (93) బుధవారం ఉదయం కన్నుమూయగా, సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి. రమేష్ బాబు తండ్రి విశ్రాంత ఉపాధ్యాయులు వీర రాఘవయ్య (99) సరిగ్గా 6 నెలల క్రితమే పరమపదించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా రైతు సంఘం కార్యదర్శిగా పనిచేసిన రమేష్ బాబు, ప్రస్తుతం సత్తెనపల్లి నియోజకవర్గానికి సిపిఐ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. వీరి కుటుంబానికి సన్నిహితుడైన సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు గురువారం వారి నివాస గృహానికి వెళ్లి, ఆరు మాసాల్లోనే తల్లిదండ్రులను కోల్పోయి విషాదంలో వున్న రమేష్ బాబును పరామర్శించి, ఓదార్చారు.

# పల్లెల్లో ఆరోగ్య ప్రదాతలు గ్రామీణ వైద్యులు




గుంటూరు నవంబర్ 6(లక్ష్యం న్యూస్) ప్రాణాపాయ పరిస్థితుల్లోనున్న రోగులకు తాత్కాలికంగా ,ప్రాథమిక వైద్యం అందించి పునర్జన్మ ప్రసాదించే దేవుళ్ళు ,గ్రామీణ వైద్యులని పల్స్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి డాక్టర్ గౌతమ్ కుమార్, అన్నారు డాక్టర్ గాజుల రామకృష్ణ ,డాక్టర్ మహంతి, డాక్టర్ దాస్ ,పల్స్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ మనోరంజని, రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నేత మురళీకృష్ణ తో కలిసి రాజా గారి తోట టిటి డి మండపం లో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా డాక్టర్ గౌతమ్ కుమార్, డాక్టర్ గాజుల రామకృష్ణ , మహంతి ,దాస్ మాట్లాడారు. గ్రామాల్లో చిన్నచిన్న ప్రాథమిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్న సీజనల్ వ్యాధుల పట్ల, దీర్ఘకాలిక వ్యాధుల పట్ల గ్రామీణ వైద్యులకు సంపూర్ణ అవగాహన ఉందన్నారు. అయితే రోగులకు అనారోగ్య పరిస్థితులు తీవ్రంగా ఉన్నప్పుడు ,తమ పల్స్ హాస్పిటల్ వంటి నిపుణులైన వైద్యులతో కూడిన హాస్పిటల్స్ కు రెఫర్ చేయాలన్నారు. అంతేతప్ప స్టెరాయిడ్స్, హైపవర్ యాంటీబయోటిక్స్ వారికి ఇవ్వరాదన్నారు. తద్వారా వారు రెండు మూడు సంవత్సరాల్లో తీవ్ర అనారోగ్య పరిస్థితికి గురై మరణించే పరిస్థితులు కూడా ఏర్పడతాయని గుర్తు చేశారు. గ్రామీణ వైద్యుల అందిస్తున్న వైద్య సేవలు పారదర్శకంగా ,ప్రణాళిక బద్ధంగా ఉండాలన్నారు. అందుకు అధునాతన వైద్య ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు దోహదపడతా యన్నారు. ఆరోగ్యం విషమించే పరిస్థితి ఉన్న రోగులను సత్వరమే పెద్ద ఆసుపత్రులకు రెఫర్ చేయాలని ,తద్వారా వారి ప్రాణాలు కాపాడవచ్చు అని డాక్టర్ గౌతమ్ కుమార్ ,డాక్టర్ గాజుల రామకృష్ణ ,డాక్టర్ మహంతి ,డాక్టర్ దాస్, పల్స్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ మనోరంజని,గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర నేత మురళీకృష్ణ కోరారు . ఈ సందర్భంగా పల్స్ మల్టీ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గౌతమ్ కుమారును, డాక్టర్ గాజుల రామకృష్ణను, మనోరంజనీని శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం 50 ఏళ్ల పాటు వైద్య సేవలు అందించిన గ్రామీణ వైద్యులను కూడా, డాక్టర్ గౌతమ్ కుమార్, ఆధ్వర్యంలోని వైద్య బృందం సత్కరించింది, వారి సేవలను కొనియాడారు .సంపూర్ణ ఆరోగ్యానికి శాశ్వత పరిష్కారం పల్స్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో లభిస్తుందనే విషయాన్ని గ్రామీణ వైద్యులంతా గుర్తించాలని పిలుపునిచ్చారు

# నరసరావుపేట మున్సిపాలిటీలో

# రూ. 62 లక్షలతో అభివృద్ధి పనులు

## - ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు




**నరసరావుపేట నవంబర్ 06 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు రూ. 62 లక్షలతో గురువారం ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. పట్టణంలో 11వ వార్డు సీబీఐటీ స్కూల్ లైన్‌లో రూ.55 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇందులో పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (%ూఖణూ%) గ్రాంటు రూ.25 లక్షలు, బీపీఎస్-ఎల్ఆర్ఎస్ గ్రాంటు రూ.30 లక్షలతో కలిపి మొత్తం రూ.55 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, డ్యూయల్ డ్రైనేజీ వ్యవస్థకు డాక్టర్ అరవిందబాబు శంకుస్థాపన చేశారు. "ప్రతి వీధిలోనూ నీరు నిలవకుండా, వాహనాలు సునాయాసంగా ప్రయాణించేలా చేయడమే లక్ష్యం" అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్పష్టం చేశారు. 15వ వార్డు కొండలరావుపేటలోమున్సిపల్ జనరల్ ఫండ్‌తో రూ.7 లక్షలతో నిర్మించిన 400 మీటర్ల సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించి, స్థానికులతో మమేకమయ్యారు. "చిన్న పనైనా ప్రజల ఇంటి ముందు వరకు చేర్చడమే నా బాధ్యత" అని ఆయన హామీ ఇచ్చారు.కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, డిఈ షేక్ మహమ్మద్ రఫీక్, ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రక్షాళన పై దృష్టి సారించాలి




**బాపట్లనవంబర్ 6 (లక్ష్యంన్యూస్)**

ఓటర్ల ప్రక్షాళన జాబితా (స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్) రూప కల్పనపైబాపట్ల ,గుంటూరు తో పాటు అన్ని జిల్లా ఎన్నికల అధికారులు దృష్టి సారించాలని ఏపీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తెలిపారు. ఓటర్ల ప్రక్షాళన జాబితా తయారీపై అన్ని జిల్లాల కలెక్టర్లకు గురువారం వర్చువల్ విధానంలో శిక్షణ కార్యక్రమం జరిగింది.ఓటర్ల జాబితా రూపకల్పనకు బిఎల్ఓ లు సర్వే చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి చెప్పారు. 2002 సంవత్సరం నాటి ఓటర్లు, 2025 ఓటర్ల జాబితాతో పోల్చి విచారణ చేయాలన్నారు. ఇంటింటా ఓటర్ల సర్వే విచారణ జరపాలన్నారు. 2002సంవత్సరంలోఓటర్లజాబితాలో పేర్లు ఉన్నవారుఆధారాలు చూపించాల్సిన అవసరం లేదన్నారు. 1987 నుంచి 2004 వరకు ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్ల ను తండ్రి పేరుతో అనుసంధానించాలన్నారు. 2004 తర్వాత ఓటర్లుగా నమోదైన వారంతా తల్లిదండ్రులు లేదా కుటుంబ సభ్యుల ధ్రువీకరణ తప్పనిసరిగా ఉండాలన్నారు. బి ఎల్ ఓ లు ఇంటింటా సర్వే చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల ధ్రువీకరణ పత్రాల పరిశీలన తప్పనిసరిగా చేపట్టేలా అధికారులు శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ ప్రక్రియను రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో చేపట్టాలన్నారు. నూతనంగా ఓటు హక్కు పొందిన వారికి ఓటర్ల గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. వేమూరు నియోజకవర్గానికి ఈఆర్వో పోస్ట్ ఖాళీ అయిందని, తక్షణమే ఉప కలెక్టర్ ను నియమించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఉప కలెక్టర్ నాగిరెడ్డి వేరొక జిల్లాకు బదిలీపై వెళ్లారని, ఆ స్థానంలో మరొకరిని నియమించాలని కోరారు.ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎస్.కె షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్. ఆర్. ఎమ్ యూనివర్సిటీలో విషాహారం పై కలెక్టర్ విచారణ




**మంగళగిరి నవంబర్ 06 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

అమరావతిలోని మంగళగిరి మండలం నీరుకొండ పరిధి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ హాస్టల్‌లో చోటు చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటనపై గుంటూరు జిల్లా సబ్ కలెక్టర్ సంజనా సిన్హా విచారణ చేపట్టారు. నేరుగా ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలోని మెస్ ను, పరిసరాలను తనిఖీ చేశారు. ఫుడ్ పాయిజన్ కు గల కారణాలపై ఆరా తీశారు. అనంతరం ఆమె మంగళగిరి తహసిల్దార్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 300 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురైనట్లు విచారణలో వెల్లడైందని ఆమె తెలిపారు. ఫుడ్ పాయిజన్ ఘటనపై వాస్తవాలను నిర్ధారించి, చర్యలకు ఉపక్రమించేందుకు జిల్లా కలెక్టర్ ఆరుగురితో కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. తెనాలి సబ్ కలెక్టర్, ఎడ్యుకేషన్ ఆర్జెడి, డీఎస్ఓ, ఫుడ్ ఇన్స్పెక్టర్, డి.ఎస్.పి తో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అస్వస్థతకు గురైన విద్యార్థుల్లో కొంత మందికి డయేరియా లక్షణాలు, మరికొందరికి వాంతులు, విరోచనాలు, కడుపులో నొప్పి ఉన్నట్లు వైద్య బృందాలు నిర్ధారించాయి" అని అన్నారు.ఈ ఘటనకు కారణం ఏమిటి అన్నది ఖచ్చితంగా తెలుసుకునేందుకు పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోంది అని అన్నారు. సిఆర్డిఏ పరిధిలోని గ్రామాల నుంచి సరఫరా అవుతున్న నీటి వలన సమస్య తలెత్తిందా అనే కోణంలో కూడా విచారిస్తున్నామన్నారు. ఆహారం, ఆహారం ఉండేందుకు వినియోగిస్తున్న నీరు, త్రాగు నీరు శాంపిల్స్ ను సేకరించి ప్రయోగశాల కు పంపినట్లు చెప్పారు. వీటిలో ఎక్కడ లోపం తలెత్తిందో గుర్తించే పనిలో కమిటీ సభ్యులు నిమగ్నమయ్యారని ఆమె పేర్కొన్నారు. యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థులకు ఆర్వో వాటర్‌నే సరఫరా చేస్తున్నట్లు తెలియజేసింది అని వివరించారు. ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని అన్నారు. పూర్తి నివేదిక అందిన వెంటనే నిర్లక్ష్యానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యార్థుల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని తెలిపారు.

# కొల్లిపర మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం




**కొల్లిపర నవంబర్ 06 (లక్ష్యం న్యూస్)**

మండలంలో అధికారులు నిబద్ధతతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖలలో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి వివరించారు. అనంతరం సచివాలయ ఉద్యోగుల ప్రతినిధి బి.సతీష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న బొమ్మువాని పాలెం హార్టీ కల్చర్ అసిస్టెంట్ వల్లభనేని శిరీష ను అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి.సిద్ధార్థ, ఎంపీడీవో వి.విజయలక్ష్మి, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేడు చీరాలకు జిల్లా ఇంచార్జి మంత్రి రాక

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ. ఏ.ఎస్.,

బాపట్ల,నవంబర్ 06(లక్ష్యం న్యూస్): జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి శుక్రవారం జిల్లా లో పర్యటిస్తారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

బాపట్ల పార్లమెంట్ సభ్యులు మరియు లోక సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తో కలసి శుక్రవారం ఉదయం 10 గంటలకు చీరాల మున్సిపాలిటీ పరిధిలో నూతన అగ్నిమాపక స్టేషన్ నిర్మాణానికి చేయనున్న శంకుస్థాపన కార్యక్రమం లో జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పాల్గొనున్నారని కలెక్టర్ అప్రకటనలో తెలిపారు.



## నారాయణ కిడ్స్ స్కూల్లో ఆసక్తి దయకంగా చిన్నారుల ప్రదర్శన







**గుంటూరు నవంబర్ 6 (లక్ష్యం న్యూస్) :**.ప్రీ స్కూల్ స్థాయిలోనే విద్యార్థులు, ఉజ్వల భవిష్యత్తు పొందేందుకు ఎస్ ఎల్ సి ప్రోగ్రాం దోహదపడుతుందని, నారాయణ స్కూల్స్ ఏజీఎం విజయ్ బాబు ,ఆర్ అండ్ డి హెడ్ మారియా , కోఆర్డినేటర్ ఎస్కే షమీం ,ప్రిన్సిపల్ జి. సుహాసిని ,వైస్ ప్రిన్సిపల్ ఎం. జ్యోతి ,ఏవో పి .పుష్పలత అన్నారు .గురువారం ఎస్వీఎన్ కాలనీ నారాయణ కిడ్స్ స్కూల్లో స్టూడెంట్స్ లీడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.అంతకుముందు చిన్నారుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల ప్రతిభకు ,మేధో వికాసానికి అద్దం పట్టే వివిధ పాఠ్యాంశాల ప్రదర్శనలను తిలకించారు. అతిధుల సమక్షంలో పాఠ్య ,ఇతర అంశాలను విద్యార్థులు ఎంతవరకు నేర్చుకున్నారు, తండ్రి తండ్రులు అడిగినప్పుడు ,భయం లేకుండా బిడియ పడకుండా,చురుగ్గా సమాధానమిచ్చారు. అందరిని ఆకట్టుకున్నారు .ఈ సందర్భంగా విజయబాబు, మారియా ,షమీం ,సుహాసిని మాట్లాడారు .చిన్నారులకు ప్రాథమిక స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందింపజేసి, సృజనాత్మక ఆలోచన విధానాలకు బీజం మీద వేయడం ఆనందంగా ఉందన్నారు. ఇదే పందా అన్ని పాఠశాలల్లో కొనసాగుతుందని చెప్పారు.

## పల్నాడు మెగా బైబిల్ క్విజ్




**మాచర్ల: (లక్ష్యం న్యూస్)**

యువత ఆధ్యాత్మిక భావన పెంపొందించుకోవడానికి, ప్రతి ఒక్కరు నైతిక విలువలతో బ్రతకడానికి బైబిల్ మార్గం చూపిస్తుందని, అందు నిమిత్తమే బైబిల్ క్విజ్ ద్వారా అందరిలో స్ఫూర్తి నింపుతున్నట్లు బైబిల్ క్విజ్ కన్వీనర్, పల్నాడు దైవ సేవకుల సహవాసము వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ మోహన్ బాబు తెలిపారు. బైబిల్ గ్రంథంలోని యోహాను సువార్త మరియు, యోహాను రాసిన 3 పత్రికలు అంశాలపై డిసెంబర్ 13 తేదీన పట్టణంలోని సమర్పణ ప్రార్థన మందిరంలో బైబిల్ క్విజ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి ఇరవై వేల రూపాయలు, ద్వితీయ బహుమతి పదిహేను వేల రూపాయలు. మూడవ బహుమతి పది వేల రూపాయలు, నాలుగో స్థానము నుండి పదవ స్థానంలో నిలిచిన వారికి, వెయ్యి రూపాయలు,పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ అందజేయనున్నట్లు తెలిపారురిజిస్ట్రేషన్, ఇతర వివరాలకు :కన్వీనర్: పాస్టర్ శంకర్,6362218163,పాస్టర్ ప్రసాద్.9866372314, బ్రదర్. రాజశేఖర్, 9652611348,పాస్టర్ మోహన్ ,9849544077. నంబర్లను సంప్రదించాలని అన్నారు.

## సీఎం వీక్షణ సమావేశంలో జిల్లా అధికారులు




**బాపట్ల: నవంబర్ 06(లక్ష్యం న్యూస్)**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సు సదస్సుకు హాజరైన మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు...వీడియో కాన్ఫరెన్సు ద్వారా హాజరైన జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఎస్పీ ఉమామహేశ్వర్, జె సి.భావన,డి ఆర్ ఓ.జి.గంగాధర్ గౌడ్,సి ఓ పి.ఏ. ఎస్.రాజు,బాపట్ల ఆర్డీ ఓ పి.గ్లోరియా పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల సీజ్... ఎస్ఐ



**కొల్లిపర నవంబర్ 06 (లక్ష్యం న్యూస్)**

మండలంలోని మున్నంగి గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 9 ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు కొల్లిపర ఎస్ఐ పి కోటేశ్వరరావు వెల్లడించారు. మున్నంగి రీచ్ లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు అని సమాచారం అందుకున్న ఎస్సై తన సిబ్బందితో వెళ్లి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 9 ట్రాక్టర్లను గుర్తించారు. పట్టణ ప్రాంతాలలో ఇసుకకు డిమాండ్ ఎక్కువగా ఉన్నందువలన కొందరు వ్యక్తులు ఇసుకను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నట్టు వెల్లడించారు. అలా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను గుర్తించి సీజ్ చేసి తహసిల్దార్ జి సిద్ధార్థ కు అప్పగించారు. అలా సీజ్ చేసిన డాక్టర్లకు అపరాధ రుసుము విధించి, ఇసుక తరలించాలి అంటే తప్పనిసరిగా అనుమతులు అవసరమని తెలిపారు.

## రాజ్యాంగ దినోత్సవం, చెకుముకి పోటీలలో యడ్లపాడు విద్యార్థుల ప్రతిభ

**యడ్లపాడు నవంబర్6 లక్ష్యం న్యూస్**

జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో యడ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన పోటీలలో వకృత్వం లో 9వ తరగతి విద్యార్థులు కె.శాంతి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, క్విజ్ విభాగంలో వి.నవీన, కె.హాసన వి.లాస్య టీం తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. మండలస్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి కె.యాకోబు, 9వ తరగతి విద్యార్థులు పి.జ్యోతి, షేక్. ఆసియా టీం ద్వితీయ బహుమతిని సాధించారు. విజేతలతో పాటు వీరికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు భాస్కర్, మహేష్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయభారతి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయభారతి మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత ఎక్కువ మంది విద్యార్థులు పోటీలలో పాల్గొంటూ వివిధ స్థాయిలలో మంచి బహుమతులతో పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని విద్యార్థులను కోరారు.



## టిట్కో గృహాల పట్టా పంపిణీ

### - అభివృద్ధిలో పరుగులు పెడుతున్న నరసరావుపేట నియోజకవర్గం

**నరసరావుపేట నవంబర్ 06 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట పట్టణంలోని కేసనపల్లి గ్రామం వద్ద టిట్కో గృహాల పట్టాల పంపిణీ కార్యక్రమం బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు లబ్ధిదారులు లకు నేరుగా ఇంటి పట్టాలను స్వయంగా అందించారు. ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం టిట్కో గృహాల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి, లబ్ధిదారుల పేర్లను మార్చడం వంటి అక్రమాలకు పాల్పడిందని విమర్శించారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం గడిచిన 17 నెలల్లో టిట్కో గృహ సముదాయాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దింది. సీసీ రోడ్లు, సబ్‌స్టేషన్, డ్రైనేజీ, మరియు పరిశుభ్రత వంటి సౌకర్యాలను కల్పించాము. గతంలో అసాంఘిక శక్తులకు నిలయంగా ఉన్న ఈ గృహాలను నివాసయోగ్యంగా మార్చాము, అని ఆయన తెలిపారు. పట్టా అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే అరవింద బాబు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్బరాయ గుప్తా,



కవలవాయి విజయ్ కుమార్, బాలు, చిన్న, టిడిపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కన్నా గారి పేరు చెప్పి పేద విలేకరి పొట్టకొట్టిన అధికారులు

రాజుపాలెం,లక్ష్యం – ,

మండల కేంద్రమైన రాజుపాలెంలో గ్రామంలోకి వెళ్ళే రహదారి కి ఇరువైపుల షాపులు నిర్మించి ఆకమించుకున్న విషయం విధితమే, ఈ క్రమంలో పంచాయతీ కార్యదర్శి షాపుల వారికి ఖాళీ చేయాలని మూడు సార్లు నోటీస్ లు ఇచ్చారు.కానీ ఎవరు స్పందించలేదు , దీనితో కొంత మంది నాయకులు రాజకీయ నాయకుల తో కలసి లక్ష్యం పేపర్ విలేఖరి పోలూరి వెంకటేశ్వర్లు షాపు ను మాత్రమే తొలగించారు .మిగతా షాపులను వదిలి వేసేశారు.బుధవారం కలెక్టర్ కృత్తిక శుక్ల రాజుపాలెం వచ్చినప్పుడు కొంతమంది గ్రామ కమిటీ సభ్యులు రోడ్డుకి ఇరువైపులా ఉన్న షాపులను ఖాళీ చేయించాలని వినతిపత్రం అందజేశారు. అయినా కానీ అవి ఏమి పట్టించుకోకుండా ఒక షాపు తీసి వేయటం వెనుక మతలబు ఏమిటి అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. తీసివేస్తే అన్ని తీసివేయాలి గాని ఒక్క షాపు మాత్రమే తీసివేయటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ఎంపీడీవోలు సంప్రదించగా నాకు సంబంధం లేదు పంచాయతీ సెక్రెటరీ అడగండి అని తెలపగా. పంచాయతీ సెక్రెటరీ గారికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించలేదు.

# డ్రగ్స్ వద్దు.. ప్రాణాలే ముద్దు..

### - సీసీ స్ డిఎస్పి జగదీశ్ నాయక్






**బాపట్లరూరల్ నవంబర్ 06( లక్ష్యం న్యూస్)**

ఈగల్ ఐ జీ పి ఆ.కే. రవికృష్ణ ఐ పి ఎస్ ఆదేశాలు మేరకు బాపట్ల జిల్లా ఎస్ .పి శ్రీ.బి. ఉమా మహేశ్వర్ ఐ పి ఎస్ సూచనలు ప్రకారం జగదీశ్ నాయక్ గురువారం బాపట్ల జిల్లా లో గల బాపట్ల జూనియర్ కాలేజ్ విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు ఈగల్ విభాగం యొక్క విధి విధానాలు గంజాయి కి సంబంధించి వాటి వలన కలిగే అనర్థాలు మరియు గంజాయి కేసుల శిక్షల గురించి తెలియజేయడం జరిగింది చెప్పారు.అదేవిధంగా పిల్లలు ఏ విధంగా గంజాయి బారిన పడుతున్నారు అని అవగాహన కల్పించడం జరిగింది...టోల్ ఫ్రీ నెంబర్ 1972 కోసం తెలియజేశారు..అందరి చేత డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదం చెప్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుమారు 230 మంది విద్యార్థులు మరియు ఉపాధ్యాయు మరియు ఈగల్ టీం పాల్గొనడం జరిగింది.విద్యార్థులకు రోడ్ సేఫ్టీ మరియు సైబర్ క్రైమ్స్ పై కూడా అవగాహన కార్యక్రమం జరిగిది అన్నారు

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో డాక్టర్ సుధీర్ భర్గవరెడ్డి....







**రాజుపాలెం,నవంబర్ 6(లక్ష్యం న్యూస్):**

గవర్నమెంట్ మెడికల్ కాలేజీల ప్రైవేటుకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా రాజుపాలెం మండలం చౌట పాపాయపాలెం గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి...ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు పడాల శివారెడ్డి,జడ్పీటీసీ దొంతి రెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు బాసు లింగారెడ్డి, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు బండి కోటి నాగిరెడ్డి, సర్పంచ్ వల్లల నాగరాజు, మాజీ సర్పంచ్ కడియం నరసింహారావు, ముసుకు శ్రీను,యామర్తి సుబ్బారావు,గొలదారి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ కడియం నాగేశ్వరరావు,బయ్యా గిరి, సానికొమ్మ శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల రాము, కొమెర చంటి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధైర్యంగా ఉండండి మీ కుటుంబానికి అండగా ఉంటాం

**బాపట్ల రూరల్ నవంబర్ 06(లక్ష్యం న్యూస్):**

కాపు కులానికి చెందిన లక్ష్మీనాయుడును హత్య చేయడంతో పాటు ఆ దాడిలో పవన్ భార్గవ నాయుడు లను హత్య దారుణంగా హత్య చేయడానికి ప్రయత్నించిన నిందితులకు ఉరిశిక్షపడే విధంగా న్యాయస్థానం తీర్పునివ్వాలని తాము కోరుకుంటున్నామని బాపట్ల కాపు సేవా సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు అన్నారు. ధారకాను పాడు గ్రామానికి చెందిన భార్గవ నాయుడు,పవన్ లు చికిత్స పొందుతున్న నేపథ్యంలో బాపట్ల కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో బాధితులకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఆదేశాల మేరకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కాపు సేవా సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని హత్య చేసి లేకుండా చేయాలని ఆలోచన విధానంతో ఫార్చునర్ కారు తో గుద్ది హత్య చేశారన్నారు. మృతుడి తమ్ముళ్లను భార్గవ నాయుడు పవన్ ను కూడా హత్య చేయాలని రాడ్డులతో కొట్టి చనిపోయారని వెళ్లిపోయిన నేపథ్యంలో స్థానికులు గమనించి క్షతగాత్రులను వైద్యశాలకు తరలించారని చెప్పారు. పవన్ పూర్తిగా మంచానికి అంకితం అయ్యారని, భార్గవ నాయుడు కోలుకోలేని విధంగా గాయాలతో కాళ్లు విరిగిపోయి ఇబ్బం దులు పడుతున్నారన్నారు. క్షతగాత్రులకు కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నం సతీష్ ప్రభాకర్ ఆదేశాలతో 50,000 ఆర్థిక సహాయం అందజేశామని భవిష్యత్తులో ఎటువంటి సహాయం కావాలన్నా అందజేసేందుకు బాధితులకు సిద్ధంగా ఉన్నామన్నారు. పోలీస్ అధికారులు పూర్తిస్థాయిలో న్యాయస్థానంకు ఆధారాలు సమర్పించి ఉరిశిక్షపడే విధంగా కృషి చేయాలని కోరుతున్నామన్నారు.కాపు నాయకులు పర్వతారెడ్డి భాస్కరరావు,తులసి సాయి దాసు,గోపాలం వెంకటేశ్వరరావు,మరిశెట్టి రాఘవరావు,ఇనపగొల్ల రంగారావ ),బీమా కోటేశ్వరరావు,కోటికలపూడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 7-11-2025

# తుఫాన్ తో దెబ్బతిన్న రైతులకు మోసం

**గుంటూరునవంబర్ 6 (లక్ష్యం న్యూస్) :**
రూరల్ జొన్నలగడ్డ గ్రామంలో దెబ్బతిన్న పత్తిపైరులను సిపిఎం, రైతు సంఘాలు పర్యటించడం జరిగింది .ఈ పర్యటనలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నేతాజీ, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి రంగారెడ్డి, కంచుమాటి అజయ్ కుమార్ లు మాట్లాడుతూ తుఫానుకు ముందు ముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రులు తుఫాను వల్ల దెబ్బతిన్న ప్రతి రైతును ఆదుకుంటామని ఆర్భాటంగా పత్రికల్లో, టీవీల్లో ప్రచారం ఉదరగొట్టారన్నారు. కానీ ఆచరణలో శూన్యంగా ఉందన్నారు.జిల్లాలో సుమారు 60 ఎకరాలు పత్తి సాగు చేయగా అందులో సగం పైగా పూర్తిగా పత్తి దెబ్బ తిన్నది అన్నారు. కానీ పంట నష్టం అంచనాల్లో ఏమాత్రం దెబ్బతిన్న పైర్లను పరిశీలించకుండా మొక్కుబడిగా హడావుడిగా తప్పుడు రిపోర్టులతో పంట నష్టం తయారు చేయడం జరిగింది.గ్రామంలో క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనా వేసిన దాఖలాలు లేవన్నారు. పత్తి ఊరకెత్తిపోయి పూర్తిగా దెబ్బతినగా పై ఆకుల మాత్రమే అక్కడక్కడ పచ్చగా కనిపిస్తున్నాయన్నారు. దీని పరిగణనలోకి తీసుకొని రిపోర్టులు ఇస్తున్నారు అన్నారు. ప్రభుత్వం ఇది పరిశీలించకుండా పంట నష్టం జరగలేదని ప్రకటనలు చేస్తున్నారన్నారు.ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో అధికారులు పంట నష్టం అంచనాలను వేసి రైతులకు న్యాయం చేయాలన్నారు.మండల స్థాయిలో పత్తి కొనుగోలు కేంద్రాలు



పెట్టినిబంధనల ప్రకారం ఎనిమిది శాతం 8% మాత్రమే పరిగణలో తీసుకోవటం మార్చి,15% నుంచి 18 శాతం వరకు తేమశాతాన్ని పరిగణలో తీసుకుంటే ఈ తుఫానుకు దెబ్బతిన్న రైతులకు కొంత మేరకు న్యాయం జరుగుతుందన్నారు. దీని ప్రకారం మద్దతు ధర ప్రకారం 8110 రూపాయలకే పాడైపోయిన పత్తి మొత్తాన్ని కొనుగోలు చేయాలన్నారు.పంటల భీమా పథకాన్ని అమలుపరచిన ందుకు రాష్ట్ర ప్రభుత్వమే దీనికి పూర్తిగా బాధ్యత వహించి రైతులును నష్టం నుంచి బయటపడే విధంగా చేయాలన్నారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో చర్చించి న్యాయం చేయాలన్నారు.అదేవిధంగా కౌలు రైతులు కూడా గుర్తించి పంట పండించిన వారికే నష్టపరిహారం చెందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.లేనిపక్షంలో రైతులతో రైతు సంఘాలు ఆందోళన చేపడతామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు తలసీల సుధాకర్, ఇమ్మడి నాగేశ్వరరావు, కంజుల విఠల్ రెడ్డి, బాణావత్ భద్రయ్య, జోషి లు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో మండల ప్రవాస్ యోజన కార్యక్రమం



**నాదెండ్ల నవంబర్ 6 లక్ష్యం న్యూస్**
రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆదేశాలు, జిల్లా బిజెపి అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ సూచనలు తో మండలం లోని గణపవరం గ్రామంలో మండల ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో గణపవరం గ్రామంలో బిజెపి బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులు పాల్గొన్నారు.బిజెపిమండలమాజీఅధ్యక్షులు పిన్నింటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని నిర్వహించాగా నాదెండ్ల మండలం ప్రోగ్రామ్ ఇంచార్జ్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రావిపాటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో 50 మంది పార్టీలో చేరారు. గ్రామంలోని అన్ని బూత్ లకు బూత్ కమిటీలు ప్రకటించారు. ప్రతి వార్డు ప్రతి బూతులో కమిటీల బలోపేతానికి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క బిజెపి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంటా స్వదేశీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంటా స్వదేశీ అనే నినాదంతో ప్రతి గడపకు స్వదేశీ వస్తువులని కొనండి అని బిజెపి నాయకులు తో కలిసి గ్రామంలో స్టిక్కర్లు అంటించి, పాంప్లెంట్లు పోస్టర్లు ప్రజల అందరికీ పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు ఇంటిలో కి స్వదేశీ వస్తువులనే కొనుక్కుంటే మన దేశానికి వచ్చే లాభం మీద అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండల ప్రోగ్రాం ఇంచార్జ్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు, జిల్లా సెక్రెటరీ గట్ట హేమ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సింగిరేసు పోలయ్య, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి బండారు నాగరాజు, బీజేవైఎం అధ్యక్షులు పులిగుజ్జు మహేష్, పట్టణ మీడియా ఇంచార్జ్ రావికింది రామకృష్ణ,పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ సుభాని, బిజెపి నాయకులు రావిపాటి కోటేశ్వరరావు, మండల్ నేడి కొండలరావు, కాటా శ్రీనివాసరావు, కుమ్మరి అనంతయ్య, రావిపాటి శివకృష్ణ మున్నంగి శ్రీరాం బాబు, షేక్ బాజీవలి తదితరులు పాల్గొన్నారు

# జెబి ల్యాబ్స్ ప్రారంభించిన ఎంఏఎం విద్యాసంస్థల అధినేత రామ శేషగిరిరావు

**నరసరావుపేట నవంబర్ 06 (లక్ష్యం న్యూస్)**
నరసరావుపేట పట్టణంలోని పెద్ద చెరువులో గల ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్ నందు జెబి ల్యాబ్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎం ఏ ఎం విద్యాసంస్థల అధినేత మెదరమెట్ల రామశేషగిరి రావు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి శేషగిరిరావు ల్యాబ్ ని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ల్యాబ్ నిర్వాహకులు ఫయాజ్ కి శేషగిరిరావు పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. మెడికల్ రంగంలో ఎటువంటి తప్పటడుగులు వేయకుండా రక్త పరీక్షలకు వచ్చినటువంటి పేషెంట్లకు నిజాయితీగా రక్త పరీక్షలు నిర్వహించి వారికి సరైన సమాచారం అందించాలని తెలియజేశారు.ఇటువంటి




సరైన సమాచారం అందించడం వల్ల మరింత మంది మన వద్దకు చేరు అవుతారని శేషగిరిరావు సూచించారు.

# రెండు రోజుల పాటు వాటర్ షెడ్ మహోత్సవ్



గుంటూరు, నవంబరు 6(లక్ష్యం న్యూస్) రెండు రోజుల పాటు వాటర్ షెడ్ మహోత్సవ్ జరగనుందని రాష్ట్ర వాటర్ షెడ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ సంచాలకులు వై.వి.కె.షణ్ముఖ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి వాటర్ షెడ్ -పిఎంకేఎస్ వై జాతీయ సదస్సు (వాటర్ షెడ్ మహోత్సవ్) రెండు రోజుల పాటు గుంటూరులో జరుగుతుందని, ఈ కార్యక్రమానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యునికేషన్స్ సహాయమంత్రి డా. చంద్రశేఖర్ పెమ్మసాని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన 130 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని వివరించారు.మొదటి రోజు, 10వ తేదీన గుంటూరు ఐటిసి హెూటల్లో ప్రారంభ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. 2. రెండో రోజు కార్యక్రమం:రెండవ రోజు 11వ తేదీన గుంటూరు జిల్లాలోని వెంగళాయపాలెం గ్రామ పంచాయతీలో జరుగనున్న కార్యక్రమానికి కేంద్ర మంత్రులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి హాజరు అవుతారని తెలిపారు.

# బాపట్లలో లారీని ఢీకొని ఇద్దరు యువకులు మృతి





**బాపట్ల రూరల్ నవంబర్ 4( లక్ష్యం న్యూస్):**
అతివేగం ఇద్దరి యువకుల ప్రాణాలను బలి తీసు కుంది. బాపట్ల పట్టణంలోని ప్రధాన కూడలి గడియార స్తంభం సర్కిల్ వద్ద గురువారం తెల్లవారుజామున 2.33 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడేమృతి చెందారు. ప్రమాదం జరిగిన కూడలి వద్ద సీసీ ఫుటేజీ సోషల్ మీడియాలో వైరల్ అయింది. ప్రమాదం జరిగిన తీరుని ఈ వీడియో స్పష్టం చేస్తోంది. వివరా లిలా ఉన్నాయి. గుంటూరు నగరంలోని కొరిటపాడుకు చెందిన షేక్ రిజ్వాన్ (22) చింతల నాని (20) బాపట్ల సమీపంలోని సూర్యలంక బీచ్ కి వెళ్లారు. బీచ్ మూసివేయడంతో తిరుగు పయానమయ్యారు. ఈ నేపథ్యంలో చీరాల నుంచి గుంటూరు వైపు వెళుతున్న లారీ వెనుక భాగాన్ని బైక్ బలంగా ఢీకొనింది. దీంతో బైక్ పై వెళుతున్న రిజ్వాన్, నాని అక్కడికక్కడే మరణించారు. సంఘటన స్థలానికి చేరుకున్న బాపట్ల పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# నరసరావుపేట పట్టణంలో వ్యభిచార స్థావరంపై పోలీసుల ఆకస్మిక దాడి



**నరసరావుపేట నవంబర్ 06 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు,చట్ట వ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు చేపట్టాలనే సూచనలతో ఈ రోజు 06/11/25 మధ్యాహ్నం సుమారు 01:30 గంటల సమయంలో నరసరావుపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రావిపాడు రోడ్డులోని %ూ%9 బ్యూటీస్ స్పా సెంటర్ పక్కన గల గృహంలో వ్యభిచారం జరుగుతుందని విశ్వసనీయ సమాచారం అందిన నేపథ్యంలో,ఎస్పీ ఆదేశాల మేరకు నరసరావుపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ షేక్.ఫిరోజ్ నేతృత్వంలో దాడి నిర్వహించడం జరిగింది.రైడ్ సందర్భంగా వ్యభిచార కార్యకలాపాలలో పాల్గొంటున్న ఐదుగురిని (ఇద్దరు పురుషులు, ముగ్గురు మహిళలు) అదుపులోకి తీసుకోవడం జరిగింది. అనంతరం వారిని తగిన చట్టపరమైన చర్యల కొరకు నరసరావు పేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.“పల్నాడు జిల్లా వ్యాప్తంగా అసాంఘిక మరియు చట్టవ్యతిరేక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు పోలీస్ విభాగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందనీ, ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని”ఎస్పీ తెలిపారు..

# యువతకు ముద్ర రుణాలు ఇవ్వండి

## : బ్యాంకర్లకు చైర్మన్ మదర్ సాహెబ్, కమిషనర్ వేణుబాబు ఆదేశం

### చిరు వ్యాపారులనూ ఆదుకోవాలి

**మాచర్ల (లక్ష్యం న్యూస్)**
మాచర్ల పట్టణంలో నిరుద్యోగ యువత వ్యాపారభివృద్ధికి వీలుగా వారికి తక్షణమే ముద్ర రుణాలు మంజూరు చేయాలని మున్సిపల్ ఛైర్మన్ మదర్ సాహెబ్, కమిషనర్ వేణుబాబు బ్యాంక్ మేనేజర్లను ఆదేశించారు.
గురువారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు ఆధ్వర్యంలో ఛైర్మన్ మదర్ సాహెబ్ తో కలిసి బ్యాంక్ మేనేజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అర్హులైన యువత సొంతంగా వ్యాపారాలు ప్రారంభించేందుకు, తద్వారా సొంత కాళ్లపై నిలబడేందుకు ముద్ర రుణాలు ఎంతగానో తోడ్పడతాయని ఛైర్మన్ మదర్ సాహెబ్ పేర్కొన్నారు. బ్యాంకులు సానుకూల దృక్పథంతో వ్యవహరించి, దరఖాస్తు చేసుకున్న యువతకు త్వరగా రుణాలు మంజూరు చేయాలని సూచించారు.అదేవిధంగా,




పట్టణంలో నిత్యం శ్రమిస్తున్న చిరు వ్యాపారులకు కూడా వారి వ్యాపార విస్తరణ కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ముద్ర రుణాలను అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ వేణుబాబు బ్యాంకర్లను కోరారు. చిరు వ్యాపారులకు ఆర్థిక భరోసా కల్పించడం ద్వారా పట్టణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.
ఈ సమావేశంలో ముద్ర రుణాల మంజూరు వేగవంతం చేయాలని, ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని బ్యాంక్ మేనేజర్లకు స్పష్టం చేసినట్లు కమిషనర్ వేణుబాబు తెలియజేశారు

## ఆన్లైన్ ద్వారా వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళ అరెస్ట్.



**చిలకలూరిపేట నవంబర్ 6 లక్ష్యం న్యూస్**

రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బానాయుడు నేతృత్వంలో పోలీసులు ఎడ్లపాడు పరిధిలో ఆన్లైన్ ద్వారా వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళను అరెస్ట్ చేశారు.పసుమర్రు గ్రామంలో అద్దె ఇంటిలో ఉంటూ యడ్లపాడు లో ఈ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడి చేసి మహిళను అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బానాయుడు మాట్లాడుతూ, సర్కిల్ పరిధిలో వ్యభిచారం,కోడి పందాలు, కోతముక్కలు వంటి అసాంఘిక, చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి అక్రమ కార్య కలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యడ్లపాడు ఎస్ఐ టి శివరామకృష్ణ, యడ్లపాడు పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ పాల్గొన్నారు

## నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ప్రజా చైతన్య భారతీ సేవా సంస్థ



నిత్యావసర సరుకులను అందజేస్తున్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చౌట శ్రీనివాసరావు..



**సత్తెనపల్లి,నవంబర్ 6(లక్ష్యం న్యూస్):** ది 6-11-25 గురువారం సాయంత్రం 4 గంటలకు సత్తెనపల్లి సబ్ జైలు ప్రాంగణంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం నందు ఆర్థికంగా చితికిపోయి కుటుంబం గడవటానికి కూడా కష్టంగా ఉన్న సత్తెనపల్లి 4వ వార్డ్ నివాసులు జగదపు నాగేశ్వరావు కుటుంబం ప్రజా చైతన్య భారతి సేవా సంస్థ సత్తెనపల్లి వారిని సంప్రదించగా సంస్థ అధ్యక్షులు, సభ్యులు కలసి నాగేశ్వరావు కుటుంబానికి నెలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి చౌట శ్రీనివాసరావు సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు.. మరో అతిథిగా గుంటూరు ఆశీర్వాదం పాల్గొన్నారు. అనంతరం సంస్థ సభ్యులు కే.నాసరయ్య కు ముఖ్య అతిథులు, సభ్యులు చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంస్థ అధ్యక్షులు దుబాగుంట జానకీ రామయ్య,ఉపాధ్యక్షులు పీ.ఆంజనేయులు, సెక్రటరీ కే.ప్రేమ్ కుమార్, ట్రెజరర్ డీ. మల్లేశ్వరరావు,ఏ.ప్రభుదాస్,పీ. రామకోటయ్య,ఈ. ప్రసాద్, హరిబాబు, ఎస్ కే.బాబు,పీ.పెద్దన్న, రసూల్,సీ హెచ్. వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు..

## 'ఆప్కో'లోని స్టాక్ తో నూతన డిజైన్లు

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- ఆప్కో గోడౌన్ లో రూ.15 కోట్ల వస్త్రాల స్టాక్
- ఆ స్టాక్ తో చిన్న పిల్లల ఫ్రాగ్ లు, రెడీమేడ్ చీరలు, పంచెలు, క్యారీ బ్యాగ్ ల తయారీ
- ఒక వైపు త్వరగా స్టాక్ అమ్మకాలు..మరో వైపు మహిళలకు ఉపాధి కల్పన
- ఉనికి కోసం జగన్ డ్రామాలు : మంత్రి సవిత ఫైర్
- మంగళగిరిలోని యర్రబాలెం ఆప్కో గోడౌన్ లో మంత్రి సవిత ఆకస్మిక తనిఖీలు



అమరావతి, నవంబర్ 6 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : చేనేత వస్త్రాల స్టాక్ తో కొత్త డిజైన్లతో చిన్న పిల్లల ఫ్రాగ్ లు, రెడీమేడ్ చీరలు, పంచెలు క్యారీ బ్యాగ్ లు తయారు చేసి కస్టమర్లకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరలోని యర్రబాలెం ఆప్కో గోడౌన్ ను రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియాతో కలిసి మంత్రి సవిత గురువారం పరిశీలించారు. గోడౌన్ లో ఉన్న స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రూ.15 కోట్ల విలువైన వస్త్రాలు గోడౌన్ లో ఉన్నట్లు ఆప్కో మేనేజర్ మనోజ్ కుమార్ తెలిపారు. 96 ఆప్కో షో రూమ్ లకు గానూ 93 షో రూమ్ ల నుంచి రూ.13.48 కోట్లకుపై గా స్టాక్ వెనక్కి తెప్పించామని మిగిలిన మూడు షో రూమ్ ల నుంచి త్వరలోనే స్టాక్ రానుందని ఆయన తెలిపారు. గోడౌన్ లో ఉన్న రూ.కోటీ 60 లక్షల మేర స్టాక్ తో కలిపి రూ.15 కోట్లకు పైగా విలువైన వస్త్రాలు ఉన్నాయన్నారు. స్టాక్ వస్త్రాలను పరిశీలించిన మంత్రి సవిత... ఆ దుస్తులను గ్రేడింగ్ గా విభజించి, డ్యామేజీ కాని వస్త్రాలను రీ సేల్ కు పంపాలని ఆదేశించారు. అవసరమైతే, సబ్సిడీ ధరలపై విక్రయించాలని స్పష్టంచేశారు. ఏయే జిల్లాల నుంచి ఎంతెంత మేర స్టాక్ వెనక్కి తెప్పించారని అడిగి తెలుసుకున్నారు. మిగిలిన షో రూమ్ ల నుంచి త్వరగా స్టాక్ తెప్పించాలని స్పష్టం చేశారు. గోదాములో ఉన్న స్టాక్ తో చిన్నపిల్లల ఫ్రాగ్ లు, రెడీమేడ్ చీరలు, పంచెలు, క్యారీ బ్యాగ్ ల తయారీని మంత్రి సవిత పరిశీలించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఆప్కో గోడౌన్ లో రూ.15 కోట్ల మేర స్టాక్ ఉందన్నారు. ఈ స్టాక్ తో ప్రస్తుత అభిరుచులకు అనుగుణంగా రెడీమేడ్ దుస్తులు, క్యారీ బ్యాగ్ లు తయారు చేస్తున్నామన్నారు. ప్రస్తుతమున్న స్టాక్ విక్రయించడమే కాకుండా, చేనేత మహిళలకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకోసం కొందరు డిజైనర్లను నియమించుకున్నామన్నారు. వారితో మహిళలకు రెడీ మేడ్ దుస్తులు, క్యారీ బ్యాగ్ ల తయారీపై శిక్షణ అందించి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. ఆప్కో గోడౌన్, షో రూమ్ ల్లో ఉన్న స్టాక్ ను వీలైనంత త్వరగా విక్రయాలు జరిపాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు.

**ఉనికి కోసం జగన్ డ్రామాలు...**

రాజకీయ ఉనికి కోసం జగన్ డ్రామాలు ఆడుతున్నాడని మంత్రి సవిత మండిపడ్డారు. అధికారంలో ఉన్నన్నాళ్లూ ఏరోజూ రైతులు, బీసీల గురించి ఆలోచించే పాపాన పోలేదన్నారు. అయిదేళ్ల పాలనలో ఏనాడూ బురదలోకిగాని, నీటమునిగిన పొల్లాలోకిగాని దిగి తుఫాన్ బాధితులను పరామర్శించిన దాఖాలాల్లేవన్నారు. ఇప్పుడు కూడా తుఫాన్ వెళ్లిపోయిన వారం రోజుల తరవాత తీరిగ్గా వచ్చి రైతులను ఓదార్చే డ్రామాకు తెరతీశాడన్నారు. బీసీలను తీవ్రంగా వేధించిన వ్యక్తి జగన్ రెడ్డి అని మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్ అసమర్థ పాలనను విమర్శించినందుకు ఎందరో బీసీ నేతలపై తప్పుడు కేసులు బనాయించి, జైల్లో అక్రమంగా బంధించాడన్నారు. జోగి రమేష్ అరెస్టుతో జగన్ కు బీసీలు గుర్తుకొచ్చారని ఎద్దేవా చేశారు. కల్తీ మద్యం తయారీలో జోగి రమేష్ పాత్ర ఉన్నట్లు ఆ కేసులు ఏ1 నిందితుడిగా ఉన్న జనార్దనరావు పోలీసులకు తెలిపాడన్నారు. తాను, జనార్ధనరావు ఫ్యామిలీ ఫ్రెండ్స్ అని జోగి రమేష్ చెబుతున్నాడన్నారు. జనార్దనరావుకు, జోగి రమేష్ కు సంబంధమే లేదని జగన్ అంటున్నాడని, వారిద్దరిలో ఎవరి మాట జనాలు నమ్మాలని మంత్రి సవిత ప్రశ్నించారు. బీసీ కార్డుతో జగన్ డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడని, ఆయనను ప్రజలు నమ్మే పరిస్థితుల్లోకి లేరని మంత్రి సవిత అన్నారు.

## మోధో తుఫాను నిర్వహణ: కమిషనర్ వేణు బాబుకు కలెక్టర్ ప్రత్యేక అభినందన

**మాచర్ల: (లక్ష్యం న్యూస్)**

మోధో తుఫాను సంభవించిన సమయంలో మాచర్ల పట్టణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నష్ట నివారణ చర్యలను సమర్థంగా చేపట్టిన మున్సిపల్ కమిషనర్ వేణు బాబును జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా ప్రత్యేకంగా అభినందించారు.కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ శుక్లా, కమిషనర్ వేణు బాబును శాలువాతో సత్కరించి, మెమోటోను అందజేశారు.కమిషనర్ యొక్క ముందుచూపు, క్లిష్ట పరిస్థితుల్లో ఆయన చూపిన చొరవ అభినందనీయమని కలెక్టర్ ప్రశంసించారు. సిబ్బందిని అభినందించిన కమిషనర్‌కలెక్టర్ నుంచి అభినందనలు అందుకున్న అనంతరం, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వేణు బాబును పురపాలక సంఘం సిబ్బంది ఘనంగా సత్కరించారు.సీఎంఎం శివ నాగేశ్వరి, సీఓఎస్ అంజలి, సాంబశివరావు, శ్రీనివాసరావు తదితరులు కలిసి కమిషనర్‌ను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించారు.ఈ సందర్భంగా కమిషనర్ వేణు బాబు మాట్లాడుతూ, "మోధో తుఫాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిబ్బంది అందరి సహకారం ఎంతో ఉంది. వారి నిబద్ధత వల్లే పట్టణాన్ని సురక్షితంగా ఉంచగలిగాం," అని కొనియాడారు. పురపాలక సిబ్బంది పనితీరును ఆయన అభినందించారు.



# బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్

## మాచర్ల జడ్పీహెచ్ఎస్ బాయ్స్‌లో క్రీడా పోటీల ప్రారంభం

**మాచర్ల: (లక్ష్యం న్యూస్)**

'బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ మాచర్ల ప్రాజెక్ట్' ఆధ్వర్యంలో స్థానిక జెడ్.పి.హెచ్.ఎస్ (బాయ్స్), మాచర్ల పాఠశాలలో ఆటల పోటీలు ఘనంగాప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం నవంబర్ 14, చిల్డ్రన్స్ డే సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించడం 'బిగ్ హెల్ప్' సంస్థ సంప్రదాయం.శారీరక, మానసిక దారుఢ్యానికి క్రీడలు ముఖ్యంబాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఆటల పోటీలను బిగ్ హెల్ప్ సంస్థ స్టేట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాటి భాస్కర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.విద్యార్థులందరూ తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొని, మంచి ప్రతిభ చూపాలని ఆయన కోరారు. మాచర్ల ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పాఠశాలలో ఉన్న మంచి నైపుణ్యం కలిగిన వ్యాయామఉపాధ్యాయుల శిక్షణలో విద్యార్థులు కూడా వివిధ ఆటల్లో మంచి ప్రతిభ సాధించాలని ఆకాంక్షించారు.



# ఏపి ని గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా

## తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు ముమ్మరం : సిఎస్ విజయానంద్

(మొదటిపేజీ తరువాయి )

సామర్థ్యంతో రోజుకు సుమారు 1,500 టన్నుల "గీన్ హైడ్రోజన్" ఉత్పత్తికి కృషి జరుగుతోందని పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజన్"ను దేశీయంగా ఉత్పత్తి చేయడం ద్వారా విదేశీ దిగుమతులు తగ్గి స్థానిక వినియోగం గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అదే విధంగా రీన్యువబుల్ ఎనర్జీ వనరులు అధికంగా ఉన్న రాష్ట్రంగా ఎపికి మరింత గుర్తింపు వస్తుందని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు.ఎపి గ్రీన్ కో ఎయం డా.రామ్ కుమార్ మాట్లాడుతూ కాకినాడలోని ఎన్ఎప్సిఎల్ ఎరువుల కర్మాగారాన్ని 1 మిలియన్ టన్నుల అమోనియా ప్లాంట్ గా కన్వర్ట్ చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా కాకినాడ కేంద్రంగా గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. ఈనెల 14,15 తేదీల్లో విశాఖలో జరిగే సిఐఐ సదస్సులో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి కొన్ని ఎంఓయులు జరగనున్నట్టు చెప్పారు. అంతకు ముందు ఎపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ దాని రోడ్ మ్యాప్(2025-29) గురించి మెంబర్ సెక్రటరీ ప్రొ.డి.నారాయణ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గ్రీన్ హైడ్రోజన్ ఇంధన ఉత్పత్తికి గల అవకాశాలు తదితర అంశాలను వివరించారు.ఈ సమావేశంలో అడ్వయిజరీ బోర్డు సభ్యులు డా.ఆర్కె మల్హోత్ర,డా.ఆశిస్ లెలే,సుజిత్ పిల్లై,జెకె శ్రీవాస్తవ తదితరులు హైడ్రోజన్ ఇంధన ఉత్పత్తికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఇంకా ఈ సమావేశంలో న్యూ రెన్యువల్ ఎనర్జీ డెవల్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఎపి(నెరెడ్ క్యాప్)విసి అండ్ ఎండి డా.కమలాకర్ బాబు, రాష్ట్ర ఐఅండ్ఐ కార్యదర్శి డా.ఎన్. యువరాజ్, డిఎంఆర్ పాండా తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో సిఎం చంద్రబాబు

# ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిశీలన



- రెండేళ్ళలో కీలక ప్రాజెక్టులు పూర్తిచేసేలా ప్రణాళికలు
- కూటమి ప్రభుత్వం వచ్చాక ఉత్తరాంధ్రప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ
- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించడమే లక్ష్యం
- ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల సమీక్షలో మంత్రి నిమ్మలరామానాయుడు

అమరావతి, నవంబర్ 6 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటించి పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిచేసేలా అధికారులకు దిశా, నిర్దేశం చేయనున్నారని తెలిపారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. గురువారం అమరావతి సచివాలయంలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల పురోగతిపై సంబంధిత అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష, సమావేశం నిర్వహించారు. గత 5ఏళ్ళ వైసీపీ పాలనలో ఉత్తరాంధ్ర లో ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా, నాడు 2014-19 టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు చేపట్టిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులను సైతం జగన్ నిలిపేశాడు అని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిఎం చంద్రబాబు ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, రాబోయే రెండేళ్ళలో రూ.2వేల కోట్లు పైగా ఖర్చు చేసి, కీలక ప్రాజెక్టులు పూర్తి చేయాలని సూచించారని తెలిపారు మంత్రి నిమ్మల రామానాయుడు. బిఆర్ఆర్ వంశధార, తోటపల్లి, వంశధార-నాగావళి లింక్, జంఝావతి రిజర్వాయర్, హిరమండలం లిఫ్ట్, నాగావళి- చంపావతి, మహేంద్ర తనయ, తారకరామతీర్థసాగర్, మడ్డువలస రిజర్వాయర్, వంటి కీలకమైన ప్రాజెక్టులను పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నాం అని అన్నారు.ఈ 9 ప్రాజెక్టులను ప్రాధాన్యతా ప్రాజెక్టులుగా గుర్తించి, ఆయా ప్రాజెక్టుల పనులతో పాటు, ఆర్అండ్ఆర్ మరియు మిగిలిన పనులపై సైతం ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు మంత్రి నిమ్మల రామానాయుడు. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్రలో 1.24 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి రావడంతో పాటు, మరో 2.48లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమౌతుంది అని గుర్తించామన్నారు. ఇలా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకురావడంతో పాటు, కరువుప్రాంతాలకు ప్రయోజనం కల్గించే ఈ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల రుణం తీర్చుకునేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందిని, గత వైసిపి ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని విధ్వంసం చేస్తే, కూటమి ప్రభుత్వం చివరి ఎకరం వరకు సాగు నీరందించేలా ఇరిగేషన్ రంగాన్ని గాడిలో పెడుతోందని తెలిపారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు సిఈ, ఎస్ఈలు, ఈఈలు మరియు ఉన్నతాధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

శుక్రవారం 7-11-2025

# జనసేన ఎమ్మెల్యే పై కుట్ర జరుగుతుందా?

**విజయనగరం, నవంబర్ 6, (లక్ష్యం న్యూస్)**


జనసేన ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి కూటమి పార్టీలోని నేతలకు అస్సలు పడటం లేదు. గత ఎన్నికల్లో అనూహ్యంగా విజయనగరం జిల్లా నెలిమర్ల నుంచి లోకం నాగ మాధవి జనసేన టిక్కెట్ తెచ్చుకున్నారు. కూటమి పార్టీల ఐక్యతతో మాధవి నెలిమర్ల నుంచి గెలుపొందారు. అయితే గెలిచిన నాటి నుంచి లోకం మాధవికి, నియోజకవర్గంలోని టీడీపీ నేతలకు మధ్య గ్యాప్ బాగా పెరిగింది. టీడీపీ నేతలను కేర్ చేయకపోవడంతో పాటు తనకు కావాల్సిన వారికే పనులు కట్టబెట్టడం వంటివి మాధవిపై టీడీపీ నేతలకు ఆగ్రహం కలిగించాయి. దీంతో గత కొంతకాలంగా సోషల్ మీడియాలో లోకం మాధవికి వ్యతిరేకంగా కూటమిలోని మిత్రులే పోస్టులు పెడుతున్నారు. అధికారులకు కూడా ఎమ్మెల్యే మాధవి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారట. తాను తప్ప ఎవరేం చెప్పినా పనులు చేయవద్దంటూ అందరి అధికారులకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. ఎవరి సిఫార్సు లేఖలను పరిగణనలోకి తీసుకోవద్దని కూడా హుకుం జారీ చేశారు. దీంతో ఈ విషయాన్ని టీడీపీకి చెందిన నాయకులు తమ పార్టీ నాయకత్వానికి, జిల్లా మంత్రికి కూడా తెలియజేసినా లోకం మాధవి డోన్ట్ కేర్ అంటుండటంతో ఏమీ చేయలేక నిస్సహాయతతో ఉండిపోయారంటున్నారు. అయినా సరే వచ్చే ఎన్నికల నాటికి లోకం మాధవిని పూర్తిగా సైడ్ చేసే పనిలోనే కూటమి పార్టీలోని నేతలు ఉన్నారన్నది మాధవి అనుచరులు చెబుతున్నారు. కానీ మాధవి మాత్రం తగ్గేదేలేదంటూ తన పని తాను చేసుకు వెళుతున్నారు. తాజాగా జరిగిన ఘటన వెనక కూడా కూటమి నేతల ప్రమేయం ఉందని మాధవి అనుమానిస్తున్నారు. లోకం మాధవిపై మత్స్యకారులు తిరగబడ్డారు. తుపాను సమయంలో తమకు రేషన్ అందలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యకారులకు రేషన్ పంపిణీ చేయడానికి వెళ్లిన లోకం మాధవిని అడ్డుకున్నారు. పూసపాటి రేగ మండలం కోనాడ గ్రామంలో ఈ ఘటన జరిగింది. అందరికీ ఒకేలా పరిహారం, రేషన్ అందించాలని, వ్యత్యాసం ఎందుకని ప్రశ్నించారు. దీంతో లోకం మాధవి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే జనసేన నేతలు మాత్రం మత్స్యకారుల వెనక కూటమి పార్టీలకుచెందిన నేతల ప్రమేయం ఉందని అనుమానిస్తున్నారు. జనసేనను నియోజకవర్గంలో ఇబ్బంది పెట్టేందుకు ఇలాంటి చర్యలకు కూటమి పార్టీలోని మిత్రులే ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మరి కూటమి నేతల మధ్య కీచులాటలు ఎక్కడకు దారితీస్తాయన్నది క్యాడర్ లో ఆందోళన కలిగిస్తుంది.

# ఇక ఏఐ సాయంతో తిరుమల దర్శనం

**తిరుమల, నవంబర్ 6, (లక్ష్యం న్యూస్)**

తిరుమల శ్రీవారి దర్శనం కోసం కొండకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే సాంకేతికత సాయంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో శ్రీవారి భక్తులకు రెండు గంటల్లోగా దర్శనం కల్పించే ఆలోచనను టీటీడీ గతంలో చేసింది. అయితే దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావటంతో పాటుగా కొంతమంది నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి. ఏఐ సాయంతో రెండు గంటల్లో శ్రీవారి దర్శనం గురించి విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రక్రియపై కాస్త వెనుకడుగు వేసిన టీటీడీ .. మరోసారి ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించే ఆలోచన చేస్తోంది. ఈ విషయాన్ని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. ఈ క్రమంలోనే ఏఐ సాయంతో తిరుమల శ్రీవారి దర్శనం గురించి టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఏఐ ద్వారా రెండు గంటల్లో శ్రీవారి దర్శనం కల్పించాలనే ఆలోచన గతంలో చేసినట్లు బీఆర్ నాయుడు వివరించారు. అయితే ఓ వర్గం నుంచి వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. టీటీడీ నూతన ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆధ్వర్యంలో త్వరలోనే ఈ ఏఐ ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కిస్తామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. తాము బాధ్యతలు చేపట్టిన తర్వాత తిరుమల అన్నప్రసాదాల్లో మార్పులు వచ్చాయని బీఆర్ నాయుడు చెప్పుకొచ్చారు. భక్తులకు రుచికరమైన భోజనం అందిస్తున్నామని.. లడ్డూ ప్రసాదంలోనూ చాలా మార్పులు చేశామన్నారు. ప్రస్తుతం లడ్డూ ప్రసాదాలు 10 రోజులైనా నిల్వ ఉంటున్నాయని భక్తుల నుంచ్ స్పందన






వస్తోందన్నారు. తిరుపతివాసులు మూడు వేల మందికి ప్రతి నెలా మొదటి మంగళవారం శ్రీవారి దర్శన భాగ్యం కల్పిస్తున్నామని వివరించారు. తిరుమల కాటేజీలకు దేవుడి పేర్లు పెట్టాలని నిర్ణయించామని.. టీటీడీలోని అన్యమతస్తులను కూడా కొంతమందిని ఉద్యోగాల నుంచి తొలగించామన్నారు. తిరుమల శ్రీవారి బ్రేక్ దర్శనాల విషయంలోనూ మార్పులు చేశామని బీఆర్ నాయుడు వివరించారు. ఉదయం పదిన్నరకు ఉండే బ్రేక్ దర్శనాలను తెల్లవారుజామునకు మార్చామన్నారు. శ్రీవాణ ట్రస్టు కింద 5 వేల ఆలయాల నిర్మాణం, ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో గుడులు, భజన మందిరాలు నిర్మించనున్నట్లు తెలిపారు. మరోవైపు తిరుమల తరహాలో టీటీడీ ఆధ్వర్యంలోని ఆలయాల్లో నిత్యాన్నదానం అమలు చేయనున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వివరించారు. తిరుపతి తిరుమల మధ్యన ఎలక్ట్రికల్ బస్సులు నడుపుతామని టీటీడీ ఛైర్మన్ చెప్పుకొచ్చారు. కేంద్ర మంత్రి కుమారస్వామి టీటీడీకి 100 ఎలక్ట్రిక్ బస్సులు ఇస్తామన్నారని.. వాటిని తిరుపతి, తిరుమల మధ్య నడపనున్నట్లు తెలిపారు. దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో శ్రీవారి ఆలయం నిర్మిస్తామన్న టీటీడీ ఛైర్మన్.. కరీంనగర్‌లో రూ.30 కోట్లతో , దుబ్బాకలో రూ.4.5 కోట్లతో శ్రీవారి ఆలయాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు.

# రాజధానికి మీరు సలహాలు ఇవ్వొచ్చు...



**విజయవాడ, నవంబర్ 6, (లక్ష్యం న్యూస్)**

ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మించాలని కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వం హయాంలో అమరావతిలో ఆగిపోయిన పనులను పునరుద్ధరిస్తోంది. మరోవైపు, పూర్తిస్థాయి రాజధాని నిర్మాణం కోసం అవసరమయ్యే నిధుల సేకరణకు ప్రయత్నాలు చేస్తోంది. వివిధ ఆర్థిక సంస్థల నుంచి రూ. 32,500 కోట్ల నిధులు సేకరించేందుకు సిద్ధం అయింది. ఈ నేపథ్యంలో కేవలం అమరావతి మాత్రమే కాకుండా.. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ ప్రణాళికలను రూపొందించడంలో ప్రజలను కూడా భాగస్వాములు కావాలని తాజాగా ప్రభుత్వం పిలుపునిచ్చింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత 'విజన్ 2047' డాక్యుమెంట్‌ను రూపొందించడంలో మాతో చేరండి అని ప్రజలను ఆహ్వానించింది.'విజన్ 2047' డాక్యుమెంట్‌ను రూపొందించడంపై ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్డీఏ) ఓ ప్రకటన చేసింది. అందులో.. ఏపీసీఆర్డీఏ ప్రపంచ స్థాయి రాజధాని ప్రాంతాన్ని నిర్మించేందుకు 'విజన్ 2047'ను రూపొందిస్తోందని తెలిపింది. విజన్ కార్యచరణలో భాగంగా, ప్రజలు, వివిధ భాగస్వాముల నుండి రాజధాని ప్రాంతీయ అభివృద్ధి సంస్థ పరిధి కోసం ఆలోచనలు, సూచనలు, ప్రాధాన్యతలు, అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపింది. సీఆర్డీఏ ప్రాంతం సుమారు 8600 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఉందని తెలిపింది. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రణాళికా ప్రాంతాలలో ఒకటని వెల్లడించింది. ఈ రాజధాని ప్రాంతంలో.. కృష్ణా, ఎన్‌టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాల్లోని 56 మండలాలను ఉన్నాయని వివరించింది. విజయవాడ, గుంటూరు, అమరావతి, మంగళగిరి? తాడేపల్లి లాంటి నగరాలతో పాటు 900కు పైగా గ్రామాలు రాజధాని పరిధిలో ఉన్నాయని పేర్కొంది. ఈ క్రమంలో ప్రజలు వెల్లడించే అభిప్రాయాలు.. ఏపీసీఆర్డీఏ బృహత్రణాళిక (మాస్టర్ ప్లాన్ ), విజన్‌కు తోడ్పడతాయని సీఆర్డీఏ ప్రకటనలో పేర్కొంది. ఈ మేరకు ఒక గూగుల్ ఫామ్ తయారు చేసింది. ఈ ఫామ్ నింపి సీఆర్డీఏ ప్రాంతం అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రజలను కోరింది. కాగా, ఈ సర్వేలో భాగస్వాములు కావాలనుకునే వారు సీఆర్డీఏ వెబ్‌సైట్ (ఇ-టీటజీ.జీజూ.ణనీల.తిని)లోకి వెళ్లి లింక్‌పై క్లిక్ చేయడం లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అభిప్రాయాలు తెలియజేయవచ్చు. గూగుల్ ఫామ్ ఇంగ్లీష్, తెలుగు భాషల్లో అందుబాటులో ఉంది. ఇక్కడ అడిగిన ప్రశ్నలకు టిక్ మార్క్ పెట్టి ప్రజలు తమ అభిప్రాయాలు తెలపవచ్చు. అయితే ఆంధ్రప్రదేశ్ వాసులు మాత్రమే కాకుండా.. విదేశాల్లో ఉన్నవారు.. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా, ఏపీ రాజధాని ప్రాంత అభివృద్ధిపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేయొచ్చు.

**2028 నాటికి చట్టబద్ధత**

రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థల కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల కార్యాలయాల నిర్మాణం జరుగుతోంది. బ్యాంకింగ్ రంగ సంస్థల కార్యాలయాల నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన జరగనుంది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ జరుగుతోంది. అయితే గత అనుభవాల దృష్ట్యా అమరావతిని చట్టబద్ధత చేయాల్సిన అవసరం ఉంది. సిఆర్డిఏ చెబుతున్నట్టు ఐదు జిల్లాల పరిధిలో దాదాపు తొమ్మిది వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తున్న అమరావతికి పార్లమెంట్ ఆమోదముద్ర తక్షణ అవసరం. గత అనుభవాల దృష్ట్యా ఇది కీలకం కూడా. చట్టబద్ధత కల్పిస్తే.. అమరావతి అనే దానిని కదిలించలేరు కూడా. అయితే 2029 ఎన్నికల నాటికి అమరావతిని ఒక రూపానికి తెచ్చి ప్రజలకు ఓటు అడగాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అంటే కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి చట్టబద్ధత కల్పిస్తుందన్నమాట. అమరావతి రాజధాని లో నవ నగరాలు నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అయితే గ్రేటర్ హైదరాబాద్ మాదిరిగా అమరావతిని నిర్మించి ప్రపంచంలోనే గుర్తింపు తీసుకురావాలన్నది ఆరాటంగా తెలుస్తోంది. అయితే 2014లో అందరి ఆమోదముద్రతో అమరావతి రాజధానిని ఎంపిక చేశారు చంద్రబాబు. పనులు కూడా ప్రారంభించారు. కానీ 2019లో అధికారం మారిపోయేసరికి మూడు రాజధానులు అంశం తెరపైకి వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిర్వీర్యం చేసింది. దాని పర్యవసానాలు అందరికీ తెలిసిన విషయమే. భూములు ఇచ్చిన రైతులు రోడ్డెక్కారు. వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. అయితే వారి ప్రార్థనలు ఫలించి టిడిపి కూటమి వచ్చింది. లేకుంటే వారి పరిస్థితి ఎలా ఉంటుందో కూడా ఊహించలేం. వైసీపీ అధికారంలోకి వచ్చి ఉంటే అమరావతి అనేది పూర్తిగా నిర్వీర్యం అయిపోయేది. గత అనుభవాల దృష్ట్యా అమరావతి రాజధాని నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉంది కూటమి ప్రభుత్వం. అదే సమయంలో అమరావతిని కదిలించలేని స్థితిలోకి చేర్చాలని ఒక పట్టుదలతో ఉంది. అయితే అది 2028 లోనే చేయాలన్న తలంపుతో ఉంది. ఎందుకంటే ఆ సమయానికి అమరావతి రాజధాని నిర్మాణం ఒక కొలిక్కి వస్తుంది. అమరావతికి ఒక రూపు తెచ్చి.. పార్లమెంటులో బిల్లు పెట్టాలని చూస్తోంది టిడిపి కూటమి ప్రభుత్వం. అలా ఆ బిల్లును ఆమోదించి.. అమరావతిని శక్తివంతమైన నగరంగా మార్చాలన్నది చంద్రబాబు ప్రణాళిక. తద్వారా ప్రజలకు గట్టి సంకేతాలు పంపించనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా డ్యామేజ్ చేయనున్నారు. అసలు అమరావతి విషయంలో స్టాండ్ ఏంటి అని వైసిపి చెప్పుకోలేని స్థితికి తేనున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఏకపక్ష మద్దతు.. పార్లమెంటులో అమరావతి బిల్లు ప్రవేశ పెడితే ఏకపక్షంగా ఆమోద ముద్ర వేసే అవకాశం ఉంది. ఎందుకంటే అమరావతి రాజధానికి అన్ని పార్టీల మద్దతు ఉంది. ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్ప. అయితే ఆ పార్టీ జాతీయస్థాయిలో ఏ కూటమితో కూడా లేదు. తెలుగుదేశం, జనసేన ఎన్డీఏ కూటమిలో ఉంది. ఇండియా కూటమికి కాంగ్రెస్ నాయకత్వం వహిస్తోంది. వామపక్షాలు సైతం అదే కూటమిలో ఉన్నాయి. కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు సైతం అమరావతి రాజధానికి జై కొట్టాయి. దీంతో బిల్లు ప్రవేశపెట్టడమే తరువాయి చాలా సులువుగా ఆమోదముద్ర వస్తుంది. చంద్రబాబులో కూడా అదే ధీమా. ఇప్పుడు గాని చట్టబద్ధత కల్పిస్తే రాజకీయంగా ఎటువంటి ప్రయోజనం ఉండదు. 2028 నాటికి అమరావతికి ఒక తుది రూపు తెచ్చి.. పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# అమరావతి చుట్టూ ఓఆర్ఆర్

**రాజమండ్రి, నవంబర్ 6, (లక్ష్యం న్యూస్)**

అమరావతి రాజధాని లో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించి అడుగులు శరవేగంగా పడుతున్నాయి. అందుకు సంబంధించి కీలక అప్డేట్ ఒకటి వచ్చింది. అమరావతికి మణిహారంగా నిలవనున్న ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఎందుకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియలో కదలిక వచ్చింది. 11 మండలాల్లోని 40 గ్రామాల్లో భూసేకరణకు కసరత్తు ప్రారంభం అయింది. ఈ భూ సేకరణ ప్రక్రియను పర్యవేక్షించే ప్రత్యేక అధికారిగా శ్రీవాత్సవ నియమితులైన సంగతి తెలిసిందే. ఆయన ఇప్పుడు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. భూ సేకరణకు సంబంధించిన అంశాలపై ఫోకస్ చేశారు. దాదాపు 12 ప్యాకేజీలుగా విభజించి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళికగా తెలుస్తోంది. మొత్తం ఐదు జిల్లాల్లో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూ సేకరణ చేపట్టనున్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు మాదిరిగా దీనిని నిర్మించనున్నారు. 11 మండలాలలోని 40 గ్రామాల్లో ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ చేపట్టాల్సి ఉంది. దాదాపు 4792 ఎకరాలను సమీకరించనున్నారు. ప్రధానంగా దుగ్గిరాల, కొల్లిపర, తెనాలి, గుంటూరు తూర్పు, చేబ్రోలు, వట్టిచెరుకూరు, గుంటూరు పశ్చిమ, తాడికొండ, మేడికొండూరు, మంగళగిరి, పెదకాకాని మండలాల్లో భూ సేకరణ చేపట్టనున్నారు. ఇప్పటికే అన్ని మండలాల రెవెన్యూ అధికారులకు షెడ్యూల్ ఇచ్చారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులు నేషనల్ హైవే అధికారులతో కలిసి ఏడు మండలాల్లో పర్యటన పూర్తి చేశారు. అమరావతి రాజధాని చుట్టూ 190 కిలోమీటర్ల పొడవుతో అవుటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళిక. ఈ ప్రాజెక్టు కోసం జాతీయ రహదారుల సంస్థ డిపిఆర్ సిద్ధం చేసింది. ఢిల్లీలోని జాతీయ రహదారుల సమస్త ప్రధాన కార్యాలయానికి పంపింది. దాదాపు 25 వేల కోట్ల రూపాయలతో ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేయాలన్నది ప్రణాళిక. హైదరాబాద్కు మణిహారంగా నిలిచే ఔటర్ రింగ్ రోడ్డు పొడవు 158 కిలోమీటర్లు. అంటే అమరావతి రాజధాని లో 190 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తే.. అమరావతికి ఇది మణిహారంగా మారనుంది. 140 మీటర్ల వెడల్పుతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూ సేకరణ జరగనుంది. ఐదు జిల్లాల్లో జరిగే భూ సేకరణ కోసం ఒక్కో జిల్లాకు ఒక్కో జాయింట్ కలెక్టర్ ను నియమించింది. త్వరలో భూ సమీకరణ ప్రారంభం కానుంది.

# రాజకీయాలకు పురందరేశ్వరి గుడ్ బై

**రాజమండ్రి, నవంబర్ 6, (లక్ష్యం న్యూస్)**

రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు పురంద్రీశ్వరి సంచలన నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. రాజకీయాల నుంచి వైదొలగాలని భావిస్తున్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుమారుడు హితేశ్ చెంచురామ్ వచ్చే ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. ఈ మేరకు కుటుంబ సభ్యుల నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ లభించినట్లు ప్రచారం జరుగుతుంది. ఇటీవల కాలంలో నారా చంద్రబాబు నాయుడు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుటుంబాల మధ్య సయోధ్య నెలకొనడంతో వచ్చే ఎన్నికల్లో ఆయనను పోటీకి దింపాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇప్పటికే దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాజకీయాల నుంచి రిటైర్ అయ్యారు. ఆయన పుస్తకాలు రాసుకుంటూ, మనవళ్లతో గడుపుతూ కాలక్షేపం చేస్తున్నారు. రాజకీయాల్లోకి తన కుమారుడు హితేశ్ చెంచురామ్ ను ఎప్పటి నుంచో రాజకీయాల్లోకి తీసుకురావాలని భావించినా కొన్ని అడ్డంకుల కారణంగా అది సాధ్యం కాలేదు.. ఇప్పుడు దగ్గుబాటి పురంద్రీశ్వరి రాజకీయాల్లో ఉన్నారు. ఆమె రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలిగా ఉన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు 1990వ దశకంలో రాష్ట్ర రాజకీయాలను శాసించిన నేత. ఆయన రాజకీయాలకు దూరం కావడంతో పాటు పురంద్రీశ్వరి కూడా అదే నిర్ణయానికి వచ్చేటట్లు కనపడుతుంది. ఆమె కేద్రమంత్రిగా పనిచేశారు. రెండుసార్లు పార్లమెంటు సభ్యురాలిగా పనిచేశారు. ఆమె కూడా ఇక రాజకీయాల నుంచి రిటైర్ మెంట్ తీసుకుని కుమారుడు హితేశ్ చెంచురామ్ ను రాజకీయాల్లోకి తీసుకు వచ్చి తమ కుటుంబం నుంచి ఒకరు రాజకీయాల్లో కొనసాగేలా చూడాలన్నది కుటుంబ సభ్యుల నిర్ణయంగా కనిపిస్తుంది. అయితే దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ ను ఎక్కడి నుంచి పోటీ చేయించాలన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదంటున్నారు. 2019 ఎన్నికలకు ముందే దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ వైసీపీ లో చేరారు. అయితే నాడు ఆ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆయన విదేశాల్లో ఎక్కువ కాలం ఉన్నందున కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తినందున ఆయన స్థానంలో 2019 ఎన్నికల్లో దగ్గుబాటి వెంకటేశ్వరరావు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయితే నాటి నుంచి ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఇక పురంద్రీశ్వరికి కూడా కేంద్ర మంత్రి పదవి రాకపోవడంతో ఇక రాజకీయాలకు స్వస్తి చెప్పాలని భావిస్తున్నారట. అందుకే వచ్చే ఎన్నికల్లో దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ టీడీపీ నుంచి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని, ఇందుకు చంద్రబాబు కూడా ఓకే చెప్పినట్లు పార్టీ వర్గాల్లో నడుస్తుంది. దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ ను పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయట.

# శ్రీకాళహస్తి పరిధిలో లభించిన

## 20 ఎర్రచందనం దుంగలు

# - 9మంది స్మగ్లర్లు అరెస్ట్




**లక్ష్యం న్యూస్ (శ్రీకాళహస్తి )నవంబర్-06**

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి అటవీ పరిధిలో 20ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, 9మంది స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఏఆర్ఎస్ఐ ఎన్. ఈశ్వర రెడ్డి టీమ్ శ్రీకాళహస్తి అటవీ పరిధిలో కూంబింగ్ చేపట్టింది. వీరు బుధవారం తెల్లవారుజామున రాగిగుంట సెక్షన్, తీర్థాలపాల కోనకు చేరుకున్నారు. అక్కడ కొంతమంది వ్యక్తులు గుమికూడి కనిపించారు. వారిని సమీపించడంతో పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. వెంబడించిన టాస్క్ ఫోర్స్ టీమ్ చుట్టుముట్టి 9మందిని పట్టుకున్నారు. చుట్టుపక్కల పరిశీలించగా 20 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిలో ఇద్దరు తిరుపతి జిల్లాకు చెందిన వారు కాగా, ఏడుగురు తమిళనాడుకు చెందిన వారుగా గుర్తించారు. వీరిని దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ వీ శ్రీనివాసరెడ్డి, ఏసీఎఫ్ జె శ్రీనివాస్ వీరిని విచారించారు. ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రమాదవశాత్తు మరణించిన బాలుడికి ఆర్థిక సహాయం



**పెదకాకాని, నవంబర్6. లక్ష్యం న్యూస్:**

పెదకాకాని మండలం పరిధిలోని నంబూరు గ్రామం విజయ్ భాస్కర్ నగర్ ఏరియాకు చెందిన 8 వ తరగతి చదువుచున్న నేలపాటి భరత్ (14) తుఫాన్ తో వచ్చిన వరద కారణంగా ప్రమాదవశాత్తు కాల్వలో పడి మరణించారు. మరణించిన బాలుడు యొక్క తల్లిదండ్రుల బాధ తీర్చలేనిది అయినప్పటికీ స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రభుత్వం తరపునుండి భరత్ తల్లిదండ్రులు అయినా నేలపాటి సురేబాబు, ఇస్తేరు రాణి కు 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కును అందించారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏ ఆపద వచ్చిన ఆదుకుంటూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా భాదితులు నరేంద్రకుమార్ ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని తాసిల్దార్ మండల పార్టీ అధ్యక్షుడు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO